గురుతత్వాన్ని గౌరవించాలి. ఎవరైతే గురుతత్వంలో జీవిస్తారో, వారిలోని పరిమితులన్నీ తొలగిపోయి, వారు ఈ విశ్వంతో ఏకమై ఉన్నట్లు అనుభూతి చెందుతారు. అటువంటి జ్ఞానం కలిగినప్పుడు, తనను తాను నిందించుకోవడానికి తావుండదు. ఒకవేళ ఎవరైనా తమను తాము నిందించుకుంటున్నారంటే, వారు ఇంకా గురువును చేరుకోలేదని అర్థం. గురువును చేరుకోవడం అంటే, గురువు ఎల్లప్పుడూ మనతోనే ఉన్నారనే దృఢ విశ్వాసాన్ని కలిగి ఉండటం. దీని అర్థం, మనకు కావలసినవన్నీ సమకూరుతాయని మరియు మనకు సరైన మార్గం చూపబడుతుందని నమ్మడం...

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ




www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 359 | శనివారం | 31 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5




## ప్రతిష్ట దిగజార్చడమే ప్రతిపక్షాల దిగజారుడుతనం

నా ప్రతిష్ట దిగజార్చడమే లక్ష్యంగా దేశంలో గందరగోళానికి ప్రయత్నాలు : ప్రధాని మోదీ

ఎరువుల కొరతంటూ నాడు దొంగ క్యూలైన్లు..

గ్యాస్ దొరకదంటూ గృహిణుల్లో అభద్రత

కానీ, మాటిచ్చినట్టు రైతుల వెంటే నిలబడ్డా..

చివరి శ్వాస వరకు దేశ సేవలోనే ఉంటా..

'మోదీ తండ్రి కూడా వెళ్లాల్సిందే' అంటూ ఖర్గే చేసిన వ్యాఖ్యలకు ప్రధాని కౌంటర్

10 కోట్లమంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,000 కోట్ల పీఎం కిసాన్ నిధులు

దేశం సంక్షోభంలో ఉంటే విపక్షాలు సంతోషిస్తాయంటూ ప్రధాని మోదీ మండిపడ్డారు. గుజరాత్‌లోని బనస్కాంత జిల్లా భిల్డీ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతుల ఖాతాల్లో నగదును జమ చేశారు. నవంబరు 1న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో విపక్షాలు తలపెట్టిన ధర్నా, 'మోదీకా బాప్‌బీ జాయేగా (మోదీ తండ్రి కూడా వెళ్లాల్సిందే) అంటూ ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి ఆయన తీవ్రస్వరంతో విరుచుకుపడ్డారు.

వివరాలు 4 లో



## జనవరి 25 నుంచి జనాభా లెక్కలు

దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 28 వరకు

జనవరి 10-24 వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు అవకాశం

అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలు, మంచు ప్రభావ ప్రాంతాలకు మినహాయింపు

04



## భాగ్యనగరంలో భారీవర్షం

ప్రధాన రహదారులను ముంచెత్తిన వరద

ఐటీ కారిడార్, జూబ్లీహిల్స్‌లో భారీగా ట్రాఫిక్ జాం

రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలోనూ పలుచోట్ల వర్షం

నేడు, రేపు కూడా వర్షాలు: వాతావరణ కేంద్రం



02

గ్రేటర్ హైదరాబాద్‌లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గంటపాటు దంచికొట్టిన వర్షంతో ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. రోడ్లపై వరదనీరు నిలిచిపోవడంతో పలు ప్రాంతా ల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. షేక్‌పేట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, బహుదూర్‌పురా, చార్మినార్, ఖైరతాబాద్, కూకట్‌పల్లి, రాజేంద్రనగర్, నార్సింగ్‌ప్రాంతాల్లో రహదారులపై మోకాళ్లలోతు వరదనీరు నిలిచిపోయింది.

## ముడుపులు ముట్టజెప్పారు

### మియాపూర్ భూములను కొల్లగొట్టడంలో



కోట్ల రూపాయల నగదు ముట్టజెప్పారు

50 వేల కోట్ల విలువైన భూములు కొల్లగొట్టేందుకు కేసీఆర్ అండ్ కో కుట్ర

మూడేళ్లలో వాళ్ల కబంద హస్తాల్లోని లక్షన్నర కోట్ల భూములను రక్షించాం

పోలవరం-బనకచర్లకు ఆద్యుడు కేసీఆరే

కేటీఆర్ చెప్పడంతోనే మెట్రో, బుల్లెట్ రైలుకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ బ్రేకులు

ఖైరతాబాద్ ఉప ఎన్నికలో మా అభ్యర్థి దానం నాగేందరే

కేసీఆర్ కుటుంబం బయటకు విడిపోయినట్లు నటించినా లోపల ఒక్కటే

మీడియా సమావేశంలో, ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** "రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లోని 550 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులు, పెట్టుబడిదారులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారు. ఈ కుట్ర వెనక ఉన్న గోల్డ్ స్టోన్ ప్రసాద్ సోదరుడికి చెందిన 'ట్రినిటీ ఇన్ఫ్రా' సంస్థ పేరు మీద ఖరీదైన బెంజ్ ఎస్ క్లాస్ కారును కొనుగోలు చేసి 'నమస్తే తెలంగాణ' సీఎండీ దామోదర్ రావుకు నజరానాగా ఇచ్చారు. కేసీఆర్‌కు కోట్ల రూపాయల నగదు ముట్టజెప్పారు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు,

మిగతా 2 లో

## హైస్పీడ్ రైళ్ల పనులు మరింత స్పీడ్

**అలైన్‌మెంట్ ఖరారైతే భూసేకరణ ప్రారంభిస్తాం..**

03

రాష్ట్రానికి నూతన రైలు మార్గాల మంజూరు

రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

## ఉపగ్రహం దిగ్విజయం

ఎన్‌వీఎస్ -3 ఉపగ్రహం నింగిలోకి

జీఎస్ఎల్వీ-ఎఫ్18 ప్రయోగం దిగ్విజయం

20 నిమిషాల్లోనే కక్ష్యలోకి



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. గగనతలంలో మన దిక్సూచి సేవల కోసం ఉద్దేశించిన రెండోతరం నావిగేషన్ ఉపగ్రహ సిరీస్‌లో మూడోదైన ఎన్‌వీఎస్ -03 (నావిక్-3) ఉపగ్రహం దిగ్విజయంగా కక్ష్యలోకి చేరింది.

## మియాపూర్ భూములు కాపాడింది మేమే



03

2015లోనే సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌ను నియమించినం: హరీశ్

మియాపూర్ భూములు అమ్ముతామని సీఎం రేవంత్ ప్రకటించడం సిగ్గుచేటు

ఆధారాలు సహా 'ఎక్స్'లో పోస్టు చేసిన బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు

మియాపూర్‌లోని 550 ఎకరాల భూమిని కాపాడింది కేసీఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఆధారాలు చూపుతూ కేసీఆర్‌పై సీఎం రేవంత్ చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. నాటి ప్రభుత్వం భూములను కాపాడితే నేటి కాంగ్రెస్ సర్కార్ వాటిని అమ్ముకొనేందుకు సిద్ధమైందని మండిపడ్డారు.



04

## సుప్రీం కీలక ఆదేశాలు

ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ఆదేశాలు

యూపీలో ముస్లిం ఓటర్ల తొలగింపునకు ఓ బీజేపీ నేత ఏకంగా 32 ఫారం-7 పత్రాలు సమర్పించినట్లు ఆరోపణలు

# జనవరి 25 నుంచి జనాభా లెక్కలు

**దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 28 వరకు**

**న్యూఢిల్లీ :** దేశంలో జనాభా లెక్కలకు షెడ్యూల్ ఖరారైంది. 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు దేశవ్యాప్తంగా జనగణన జరగనుంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాలు, మంచు ప్రభావిత ప్రాంతాల్లో మినహా దేశవ్యాప్తంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వచ్చి పౌరుల వివరాలు సేకరిస్తారు. అంతకముందు 2027 జనవరి 10 నుంచి జనవరి 24వ తేదీ వరకు పౌరులకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశమిచ్చారు. ఈ తేదీల్లో ప్రజలు ఆన్‌లైన్ లేదా నిర్దేశిత విధానంలో తమ వివరాలను స్వయంగా జనగణనలో నమోదు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(ఆర్‌జీఐ), జనాభా లెక్కల కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ శుక్రవారం జారీ చేశారు. 2027 మార్చి 1ని జనగణనకు రిఫరెన్స్ తేదీగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మార్చి 1 నుంచి మార్చి 5వ తేదీ వరకు సవరణలకు అవకాశమిచ్చారు. అయితే, వచ్చే ఏడాది ప్రారంభంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే మణిపూర్(తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు), గోవా, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతం లద్దాఖ్‌కు, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్‌లో మంచు ప్రభావిత ప్రాంతాలకు ఈ ఉత్తర్వులు వర్తించవు. కాగా, జనాభా లెక్కల ప్రక్రియ రెండు దశల్లో నిర్వహిస్తారు. తొలిదశలో ఇళ్ల జాబితా, గృహ పరిస్థితులు, సౌకర్యాలు వంటి వివరాలు సేకరిస్తారు. ఇది ఇప్పటికే పూర్తైంది. రెండో దశలో వ్యక్తుల జనాభా, సామాజిక, ఆర్థిక వివరాలను నమోదు చేస్తారు.

## సుప్రీం కీలక ఆదేశాలు

**ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ఆదేశాలు**

**న్యూఢిల్లీ :** సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితా నుంచి పేర్లను తొలగించడానికి ఉద్దేశించిన ఫారం-7ను దుర్వినియోగం చేస్తూ పెద్ద ఎత్తున నకిలీ దరఖాస్తులను సమర్పిస్తుండటంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంపై విచారణ జరిపి తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఉత్తరప్రదేశ్‌లో పెద్ద ఎత్తున బోగస్ ఫారం-7 దరఖాస్తులు సమర్పిస్తున్నారంటూ.. సర్ ప్రక్రియను సవాల్ చేస్తూ కాంగ్రెస్ ఎంపీ తనూజ్ పునియా, సమాజ్‌వాదీ పార్టీ నేత అరవింద్ కుమార్ తదితరులు వేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చి, జస్టిస్ మోహనల ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. పెద్ద సంఖ్యలో ఫారం-7 దరఖాస్తులు దాఖలైనట్లు గుర్తించామని.. వాటిని క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నకిలీవని తేల్చారని వెల్లడించారు. అయితే వాటి ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అయితే ఒక నియోజకవర్గంలో ముస్లిం వర్గానికి చెందిన ఓటర్లను తొలగించడమే లక్ష్యంగా ఓ బీజేపీ నేత ఏకంగా 32 ఫారం-7 పత్రాలు సమర్పించారని ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారాన్ని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ఇందులో 2 ఫారాలపై బీఎల్‌ఓల సంతకాలు కూడా ఉన్నాయని తెలిపారు. యూపీలో సకాలంలో చర్యలు తీసుకోకపోవడం వల్లే తెలంగాణ, కర్ణాటకల్లోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు.

**ఢిల్లీలో 47.56 లక్షల ఓటర్ల ఇంటింటి సర్వే..**

ఢిల్లీలో తొలగించిన 47.56లక్షల ఓటర్ల అర్హతను పునఃపరిశీలించేందుకు ఇంటింటి సర్వేను ముమ్మరం చేయనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సర్ ప్రక్రియ గడువును నవంబరు 25వరకు పొడిగిస్తున్నట్లు ఈసీ ప్రకటించిన ఒకరోజు తర్వాత వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. నవంబరు 15, 22వ తేదీల్లో విద్యార్థులు, నిరాశ్రయులు, ట్రాన్స్‌జెండర్లు, సెక్స్ వర్కర్ల కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

# ఐడీబీఐ విక్రయంపై రగడ!

**కాంగ్రెస్ బ్యాంకులను నిర్మిస్తే..బీజేపీ సర్కారు అమ్ముకుంటోంది**

**కేంద్రంపై రాహుల్ గాంధీ ఆరోపణలు**

**ఐడీబీఐని రూ.25 వేల కోట్లతో మేమే పునరుద్ధరించాం: నిర్మలా సీతారామన్**

**న్యూఢిల్లీ :** ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ వ్యవహారం కేంద్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్‌కు మధ్య రాజకీయ యుద్ధానికి తెరలేపింది. లాభాల బాటలో పయనిస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకును విక్రయించాల్సిన అవసరమేంటని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రశ్నిస్తుండగా.. కాంగ్రెస్ హయాంలో బ్యాంకింగ్ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల ఎదురుదాడికి దిగారు. ఐడీబీఐ బ్యాంకులో మెజారిటీ వాటాను విక్రయించాలన్న కేంద్రం నిర్ణయంపై రాహుల్‌తీవ్రంగా స్పందించారు. ఒకప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన బ్యాంకును ఉద్యోగుల కృషి, సమష్టి ప్రయత్నాలతో లాభాల బాటలోకి తీసుకొచ్చారని చెప్పారు. గత ఏడాది బ్యాంకు రూ.9 వేల కోట్లకు పైగా లాభాన్ని ఆర్జించిందని గుర్తుచేశారు. అలాంటి బ్యాంకును ప్రైవేటు సంస్థ చేతుల్లో పెట్టాల్సిన అవసరమేంటని శుక్రవారం రాహుల్ గాంధీ 'ఎక్స్'లో ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో దేశ పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చేందుకు ఐడీబీఐ వంటి బ్యాంకులను ఏర్పాటు చేశారని, మోదీ హయాంలో వాటిని విక్రయిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో బ్యాంకులు ఏర్పాటయ్యాయని.. మోదీ హయాంలో అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రాహుల్ విమర్శలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బదులిచ్చారు. కాంగ్రెస్ హయాంలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలను వ్యక్తిగత ఆస్తుల్లా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. రాజకీయ పలుకుబడితో బ్యాంకు ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి, సరైన రుణ ప్రమాణాలను పక్కనపెట్టి పెద్ద వ్యాపార సంస్థలకు రుణాలు ఇప్పించారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చే సమయానికి ఐడీబీఐ బ్యాంకు పరిస్థితి ఏమాత్రం బాగా లేదని, రూ.25 వేల కోట్లకు పైగా మూలధనాన్ని సమకూర్చి బ్యాంకును పునరుద్ధరించామని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పలుకుబడి ఉన్నవారికి ఒక రకమైన బ్యాంకింగ్ విధానం, సామాన్యులకు మరో రకమైన విధానం ఉండేదని విమర్శించారు.

**రూ.52,878 కోట్లకు ఫెయిర్‌ఫ్యాక్స్‌కు విక్రయం**

ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణలో భాగంగా కెనడాకు చెందిన ఫెయిర్‌ఫ్యాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ సంస్థను వ్యూహాత్మక కొనుగోలుదారుగా కేంద్రం ఎంపిక చేసింది. ఈ నెల 14న కేంద్ర క్యాబినెట్ ఇందుకు ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన 30.48 శాతం, ఎల్ఐసీకి చెందిన 30.24 శాతం.. మొత్తం 60.72 శాతం వాటాను విక్రయించనున్నారు. ఈ లావాదేవీ విలువ సుమారు రూ.52,878 కోట్లు. ఇది భారత బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడి లావాదేవీల్లో ఒకటిగా నిలవనుంది.

## ఉత్తరాఖండ్‌లో కూలిన హెలికాప్టర్

**పైలట్ సహా ఆరుగురి దుర్మరణం.. బద్రీనాథ్ నుంచి తిరిగొస్తుండగా ఘటన**

**చమోలీ :** ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం బద్రీనాథ్ నుంచి డెహ్రాడూన్‌కు బయలుదేరిన ఓ హెలికాప్టర్ ప్రతికూల వాతావరణం కారణంగా జోషిమఠ్ పర్వత ప్రాంతంలో కుప్పకూలింది. ఈ ఘటనలో పైలట్‌తో పాటు కర్ణాటకలోని బెంగళూరు చెందిన ఐదుగురు ప్రయాణికులు మరణించారు. బద్రీనాథ్ నుంచి బయలుదేరిన గంట తర్వాత ఈ దుర్ఘటన చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో ప్రతికూల వాతావరణం నెలకొందని, ఆకాశం మేఘావృతమై ఉందని చెప్పారు. జోషిమఠ్ దగ్గర్లోని చాయా గ్రామ సమీపంలో హెలికాప్టర్ కూలిపోయిన విషయాన్ని సీఎం పుష్కర్ సింగ్ ధామి తన 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన హెలికాప్టర్ (వీటీ-హెచ్‌సీఎక్స్)ను ట్రాన్స్ భారత్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందినదిగా, అందులో ప్రయాణిస్తున్న వారిని ఢిల్లీకి చెందిన కెప్టెన్ హిమాంశు సబర్వాల్(48), బెంగళూరుకు చెందిన స్నేహితులు ప్రతాప్ బీ నింగరాజు (41), అరుణ్ సాళుంకె(44), వీబీ శంకర్ గౌడ (39), కె.సుధీర్(49), హెచ్ఎస్ నటరాజ్ (51)గా గుర్తించారు. వీరిలో అరుణ్ సాళుంకె బెంగళూరు సీసీబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్. వీరంతా చార్‌ధామ్ యాత్రకు వెళ్లినట్లు తెలుస్తోంది. కాగా, 2015-25 మధ్య చార్‌ధామ్ సెక్టార్ పరిధిలో 8 హెలికాప్టర్ ప్రమాదాలు జరిగాయి.

# ముడుపులు ముట్టజెప్పారు

**మొదటి పేజీ తరువాయి**

అనుచరులు, దామోదర్ రావు కలిసి గోల్డ్ స్టోన్ ప్రసాద్‌ను అడ్డు పెట్టుకొని రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర పన్నారని వ్యాఖ్యానించారు. రికార్డులను తారుమారు చేసి, అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ భూములను భూకబ్జాదారులకు కట్టబెట్టేందుకు అనేక ఎత్తుగడలు వేశారని మండిపడ్డారు. న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసంలో శుక్రవారం మీడియా సమావేశంలోనూ, ఆ తర్వాత మీడియాతో ఇష్టాగోష్ఠిగా ఆయన మాట్లాడారు. అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వం సాగించిన భూ ఆక్రమణలపై కాంగ్రెస్ తరఫున తీవ్ర పోరాటం చేశామని గుర్తు చేశారు. కక్షపూరితంగా తమపై ఎన్నో అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించినా వెనక్కి తగ్గకుండా కాంగ్రెస్ కార్యకర్తలందరూ పోరాడారని స్పష్టం చేశారు.

**లక్షన్నర కోట్ల భూములను రక్షించాం**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ కుటుంబ కబంధ హస్తాల్లోని దాదాపు రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను రక్షించామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం, అనుచరులు సాగించిన భారీ భూ దోపిడీని ఆధారాలతో సహా బట్టబయలు చేశారు. "మియాపూర్‌లోని 550 ఎకరాల భూమిపై సర్వహక్కులూ ప్రభుత్వానికే చెందుతాయని సుప్రీం కోర్టు వెల్లడించిన తీర్పు చారిత్రాత్మకమైనది. ఈ గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులు జస్టిస్ సుందరేశ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలకు తెలంగాణ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు" అని వ్యాఖ్యానించారు. ఇకనైనా భూ కబ్జాలు మానెయ్యాలని కేసీఆర్ తన బృందానికి చెప్పాలని హితవు పలికారు.

**ఐఎంజీ భరత్ సహా వేల కోట్ల భూముల రక్షణ**

గతంలో గచ్చిబౌలిలో 400 ఎకరాలు, మామిడిపల్లిలో 450 ఎకరాలు కలిపి మొత్తం 850 ఎకరాలను ఐఎంజీ భరత సంస్థకు కేటాయించగా, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి దానిని రద్దు చేశారని సీఎం రేవంత్ గుర్తుచేశారు. గత ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తిపడి కోర్టులో వారికి అనుకూలంగా వ్యవహరించిందని, తాము అధికారంలోకి వచ్చాక సుప్రీంకోర్టులో పోరాడి రూ.40 వేల కోట్ల విలువైన ఆ భూమిని కాపాడామని స్పష్టం చేశారు. గడిచిన మూడేళ్లలో ప్రధానమైన ఏడు భూములను కేసీఆర్, కుటుంబ సభ్యులు, కబ్జాదారుల నుంచి రక్షించామని తెలిపారు. మియాపూర్‌లోని 550 ఎకరాల భూమి వాటిలో ఒకటని చెప్పారు. న్యాయస్థానంలో సమర్థ వాదనలు వినిపించడం ద్వారా ఐఎంజీ భారత్ భూములను కాపాడామని చెప్పారు. అలాగే, హయత్ నగర్ మండలం సాహెబ్‌నగర్ కలాన్ సర్వే నెం. 201లో 140 ఎకరాల భూమిని కాపాడామని గుర్తు చేశారు.

శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ సర్వే నెం. 59లోని 36 ఎకరాల (దాదాపు రూ. 3,600 కోట్ల విలువైన) భూమిని న్యాయస్థానంలో పోరాటం చేసి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గండిపేట మండలం మంచిరేవులలో 143 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించామన్నారు. భూపాలపల్లి జిల్లాలో రూ.400 కోట్ల విలువైన 106 ఎకరాల అటవీ భూమిని ఒక రాజకీయ నాయకుడికి నజరానాగా అప్పగిస్తే, సుప్రీంకోర్టులో పోరాడి దానిని కాపాడామని వివరించారు. కొత్తగూడెం జిల్లాలో 600 ఎకరాల అటవీ భూమిని రక్షించామన్నారు. ఈ భూములను అమ్మి, ఆ నిధులను నూరు శాతం ప్రజా ప్రయోజనాల కోసమే వినియోగిస్తామని, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, అట్టడుగు వర్గాల పిల్లలకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడం కోసం ఖర్చు చేస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఉపయోగిస్తామని చెప్పారు.

**పోలవరం-బనకచర్లకు ఆద్యుడు కేసీఆరే**

"గోదావరి జలాలను ఏపీ ప్రభుత్వం మళ్లించుకుంటోందని, రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే ఇదంతా జరుగుతోందని కేటీఆర్, హరీశ్ అనడం వాళ్ల అవివేకానికి నిదర్శనం. ఏ రాజకీయ నేత అయినా తన రాష్ట్ర ప్రయోజనాలను, తన రాజకీయ భవిష్యత్తును పక్కనబెట్టి, పొరుగు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతారా? భద్రాచలం దిగువన లభించే గోదావరి జలాలను మళ్లించుకునేలా పోలవరం - బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే! అసెంబ్లీ సాక్షిగా.. భద్రాచలం దిగువన ఉన్న మిగులు నీటిని వాడుకోమని ఉచిత సలహా చంద్రబాబుకు ఇచ్చింది ఆయనే" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అందుకు సంబంధించిన వీడియోను కూడా ప్రదర్శించారు. "2630 టీఎంసీల్లో 630 టీఎంసీలు వాడితే అదే ఎక్కువ. అప్పటికీ 2000 టీఎంసీల నీటి లభ్యత ఉంది. ఇదే విషయాన్ని చంద్రబాబు నాయుడికి చెప్పాను. ఇచ్చాపురం నుంచి తడ వరకూ, పోలవరం ప్రాజెక్టుతోపాటు మరో ప్రాజెక్టు కట్టుకోండి. తెలంగాణ ఎంత వాడినా దుమ్ముగూడెం వరకే. కిందికిపోయిన నీళ్లు సముద్రంలో కలుస్తాయి. సముద్రంలో కలిసే నీళ్లను మన తెలుగు బిడ్డల కోసం వినియోగించాలని చెప్పా. రాయలసీమకు కూడా నీటిని తరలించుకోవాలని చెప్పాను. గోదావరి, కృష్ణాలో నీటి లభ్యత ఉంది. మాకేం అభ్యంతరం లేదని చెప్పాను. నీటిని వినియోగించుకోవాలని సూచించాను. వీటిని మరోసారి పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు నాయుడుకి అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నాను" అన్న కేసీఆర్ ప్రసంగాన్ని మీడియా ప్రతినిధులకు వినిపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అక్కడే ఈ వీడియో వినిపించి నిలదీద్దామని అనుకున్నానని, రాకుండా ముఖం చాటేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు లేని ఆలోచనను చెప్పి, పోలవరం- బనకచర్ల సలహా ఇచ్చి, కాంట్రాక్టర్‌ను కూడా అక్కడికి పంపించి, టెండర్లన్నీ మాట్లాడుకోవాలని చెప్పింది కేసీఆర్ కాదా? అని నిలదీశారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణం కేసీఆర్ కు ఏమాత్రం ఇష్టం లేదని, అందుకే పదేళ్లు దానిని గాలికొదిలేశారని ఆరోపించారు. "గత ప్రభుత్వం 148 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి చేసుకున్న ఒప్పందంలో పలు ఉల్లంఘనలు ఉన్నాయని ఫడణవీస్ అన్నారు. తెలంగాణ ప్రతిపాదించిన భూ సేకరణ తదనంతరం తమ పరిశీలనలో మరింత పెరిగిందని చెప్పారు. ముంపు భూములకు పరిహారాన్ని గత ప్రభుత్వం చెల్లించలేదు. ఒప్పందాల అమల్లో తెలంగాణ ట్రాక్ రికార్డు సరిగా లేదని ఫడణవీస్ అన్నారు. గత ప్రభుత్వం సమర్పించిన వివరాలు తప్పులతడకగా ఉన్నందున, ముంపు భూములపై తామే సొంతంగా సర్వే నిర్వహిస్తామని చెప్పారు. ఆ నివేదికలు సిద్ధమయ్యాక.. ఎనిమిది వారాల తర్వాత మరోసారి సమావేశం అవుదామని చెప్పారు" అని వివరించారు. మహారాష్ట్ర అంగీకారం లభించాక గోదావరి నీటిని నేరుగా ఎల్లంపల్లికి తరలించాలా? లేక సుందిళ్ల నుంచి ఎల్లంపల్లికి పంపించాలా? అనే దానిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంపదతో నిర్మించిన బ్యారేజీలను దెబ్బతినకుండా కాపాడుకోవడానికి తగిన మార్గాలను అన్వేషిస్తున్నామని తెలిపారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కృత్రిమ కరువును సృష్టిస్తోందన్న కేటీఆర్, హరీశ్ రావులవి మెదడు లేని మాటలని దుయ్యబట్టారు. తలా తోకా లేకుండా ఎడ్డి మడ్డిగా వాళు చేసిన తప్పులను తమ ప్రభుత్వానికి ఆపాదించాలని చూస్తున్నారని మండిపడ్డారు. కృష్ణా ప్రాజెక్టులను పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు. ఎస్ఎల్బీసీ టన్నెల్, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు-రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని విమర్శించారు.



**కేటీఆర్ చెబితే మెట్రోకు అశ్వినీ వైష్ణవ్ బ్రేకులు**

"బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. తెలంగాణకు ఏదైనా కావాలని మేం కేంద్ర మంత్రులను కలిస్తే.. వెంటనే కేటీఆర్ వెళ్లి అడ్డుకుంటున్నారు. "మెట్రో విస్తరణను అడ్డుకున్నది కేటీఆరే. మెట్రో విస్తరణ చేపట్టలేమని ఎల్ అండ్ టీ చెప్పింది. అందుకే, మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసింది. ఎల్ అండ్ టీతో అగ్రిమెంట్ చేసుకున్నాం. తర్వాత రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిస్తే అంతా ఓకే అన్నారు. వెంటనే కేటీఆర్ ఢిల్లీకి వచ్చి అశ్వినీ వైష్ణవ్‌ను కలిశారు. ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. కేంద్రం ఏవో కొర్రీలు పెడుతోంది. సాకులు చెబుతూ కాలయాపన చేస్తోంది. బుల్లెట్ రైలు పరిస్థితీ ఇదే. కేటీఆర్ చెప్పడంతోనే అశ్వినీ వైష్ణవ్ ఆ ప్రాజెక్టుకు బ్రేకులు వేశారు" అని ఆరోపించారు.

**ఖైరతాబాద్ అభ్యర్థి దానం నాగేందరే**

ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో దానం నాగేందరే తమ అభ్యర్థి అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ రానిచ్చేది లేదని ఉద్ఘాటించారు.

**కేసీఆర్ కుటుంబానికి ప్రకృతి విధించే శిక్ష తప్పదు**

కేసీఆర్ హయాంలో జరిగిన అరాచకాలు, పాపాలే వారిని వెంటాడుతున్నాయని, ప్రకృతి సైతం వారి ఓటమికి తగిన రీతిలోనే వ్యవహరించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులంతా పైకి విడిపోయినట్లు నటించినా లోపల ఒక్కటేనని వ్యాఖ్యానించారు. దొంగ దెబ్బ తీసి రాజ్యాన్ని ఆక్రమించుకున్నవారు చరిత్రలో నామరూపాలు లేకుండా పోయారని, రాజకీయాల్లో ఎందరికో ద్రోహం చేసిన కేసీఆర్ కుటుంబానికి భవిష్యత్తులో ప్రకృతి విధించే శిక్ష తప్పదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ఎంతో మందిని వాడుకొని మోసం చేశారని ధ్వజమెత్తారు. "కేసీఆర్‌కు ఉన్న అసలు ఆస్తి ఎకరం 36 గుంటలే. మా నాన్న, తాత, ముత్తాత పోలీస్ పటేళ్లు. మా ఊళ్లో మేము మోతుబరులమే. అక్కడ ఎవరిని అడిగినా మా గురించి ఇదే చెబుతారు. కోకాపేట ఏరియాలో 2000లోనే నేను గేటెడ్ కమ్యూనిటీలు కట్టాను. నా పరిస్థితి ఏమిటో అక్కడ ఎవరిని అడిగినా చెబుతారు. నేను ఉన్న ఈ స్థాయి ఎవరూ దాన ధర్మం చేస్తే రాలేదు. నేను శ్రమించి, కష్టించి ఈ స్థాయికి చేరుకున్నాను" అని వివరించారు.

**ఎర్రవల్లిలో శ్రీకాంతాచారి పేరిట అమరవీరుల కాలనీ**

ఎర్రవల్లి వద్ద తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి పేరిట అమరవీరుల కాలనీ నిర్మించేందుకు ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ ఫామ్ హౌస్ చుట్టుపక్కల సర్వేలు కొనసాగుతున్నాయని, ఆక్రమణలను తేల్చి భూములు లేని పేద రైతులకు పట్టాలు ఇస్తామని ప్రకటించారు. డిసెంబరు 9లోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలపకుండా జర్నలిస్టులకు వేరుగా భూమిని గుర్తించి, లే అవుట్‌లను సిద్ధం చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయించాలన్న దానిపై జర్నలిస్టులతో చర్చించాలని మంత్రికి సూచించారు.

# హైస్పీడ్ రైళ్ల పనులు మరింత స్పీడ్

**అలైన్‌మెంట్ ఖరారైతే భూసేకరణ ప్రారంభిస్తాం..**

**రాష్ట్రానికి నూతన రైలు మార్గాల మంజూరు**

**అనంతారంలో మెగాఫ్లైట్ మెయింటెనెన్స్ డిపో**

**రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** తెలంగాణలో హైస్పీడ్ రైళ్ల పనులను వేగవంతం చేయాలని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఢిల్లీలోని రైల్ భవన్‌లో అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం సమావేశమయ్యారు. హైదరాబాద్-పుణె, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్లకు సంబంధించి కేంద్రప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష జరిపి కొన్ని మార్పులను సూచించిందని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. అలైన్‌మెంట్‌ను కేంద్రం ఆమోదించిన తర్వాత భూసేకరణను ప్రారంభిస్తామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా అలైన్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. వికారాబాద్-కృష్ణా కొత్త రైలుమార్గాన్ని (130 కి.మీ.) వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం రేవంత్ కోరారు. వికారాబాద్ జిల్లా టేకల్‌కోడ్ పరిసరాల్లో భారీ సున్నపురాయి నిక్షేపా లు బయటపడ్డాయని, దీంతో ఈప్రాంతాన్ని సిమెంట్, టెక్స్‌టైల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు. హైదరాబాద్ చుట్టూ 360 కి.మీ.ల మేర నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) పక్కనే రీజినల్ రింగ్ రైలును అలైన్‌మెంట్ చేయాలని కోరారు. ఫలితంగా, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. డోర్నకల్-గద్వాల్, కల్వకుర్తి-మాచర్ల, కాచిగూడ-జగ్గయ్యపేట (250కి.మీ.), పటాన్‌చెరు-ఆదిలాబాద్ (320కి.మీ.), బోధన్-లాతూర్ (175 కి.మీ.), అక్కన్నపేట బైపాస్ లైన్ (8కి.మీ.) మార్గాలను వెంటనే మం జూరు చేయాలని సీఎం కోరారు.



**డిపో ఏర్పాటుకు 409 ఎకరాలు ఇస్తాం**

దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న మెగా కోచింగ్, ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపోను మహబూబాబాద్ సమీపంలోని అనంతా రంలో ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఈ డిపో ఏర్పాటుకు 409ఎకరాల 1 గుంట భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు సిద్ధమని ఇప్పటికే తెలియజేశామన్నారు. సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డాక్టర్ మల్లురవి, వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా దేశానికి ఆమె చేసిన సేవలను సీఎం రేవంత్‌రెడ్డి స్మరిం చుకున్నారు. దేశ సమగ్రత, సమైక్యత పటిష్టత కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుం డా పని చేసిన ధీశాలి అని కొనియాడారు.

# ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ విస్తరణ

**11లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన బ్లాక్ ప్రారంభం..**

**కొత్తగా మరో 10వేల సీట్లు అందుబాటులోకి**

**ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, ఆధునిక డిజిటల్ సేవల్లో మరింత సామర్థ్యం**

**తెలంగాణ సాంకేతిక రంగానికి మరో మైలురాయి: భట్టి విక్రమార్క**

**ప్రపంచ ఐటీ రంగంలో హైదరాబాద్ స్థానం బలోపేతం: శ్రీధర్‌బాబు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** అంతర్జాతీయ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ తెలంగాణలో తన కార్యకలాపాలను మరింత విస్తరించింది. హైదరాబాద్‌లోని పోచారం డెవల్‌పమెంట్ సెంటర్‌లో 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన నూతన సాఫ్ట్‌వేర్ డెవల్‌పమెంట్ బ్లాక్‌ను సంస్థ ప్రారంభించింది. శుక్రవారం ఈ సెంటర్ ప్రారంభోత్సవానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. 450 ఎకరాల్లో విస్తరించి ఉన్న పోచారం క్యాంపస్‌లో ప్రస్తుతం ఏడు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బ్లాక్‌లు ఉన్నాయి. వీటి మొత్తం నిర్మిత విస్తీర్ణం సుమారు 45.8 లక్షల చదరపు అడుగులు. తాజాగా ప్రారంభించిన కొత్త బ్లాక్ ద్వారా అదనంగా 10 వేల సీట్లు అందుబాటులోకి రానున్నాయి. హైబ్రిడ్ వర్కింగ్ విధానంలో అదనంగా 13 వేలకు పైగా ఉద్యోగులకు ఉపాధి కల్పించే స్థాయిలో కార్యకలాపాలను విస్తరించేందుకు ఈ సదుపాయం దోహదపడుతుందని సంస్థ వెల్లడించింది. పోచారం డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా బ్యాంకింగ్, ఆర్థికసేవలు, బీమా, రిటైల్, లైఫ్ సైన్సెస్, తయారీ రంగాల్లోని అంతర్జాతీయ ఖాతాదారులకు ఇన్ఫోసిస్ సేవలు అందిస్తోంది. కొత్త విస్తరణతో కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఇంజినీరింగ్, తదుపరి తరం డిజిటల్ సేవల్లో సంస్థ సామర్థ్యం పెరగనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ అంతర్జాతీయ సాంకేతిక కేంద్రంగా గుర్తింపు పొందిందన్నారు. ఇన్ఫోసిస్ పోచారం క్యాంపస్ విస్తరణ మరో కీలక మైలురాయి అన్నారు. ఇలాంటి భారీ పెట్టుబడులు హైదరాబాద్‌ను అంతర్జాతీయ సంస్థలకు ప్రాధాన్య గమ్యస్థానంగా నిలబెట్టడంతో పాటు, ఆవిష్కరణలు, సాంకేతికత ఆధారిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. ప్రపంచ సాంకేతిక రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లోని పోచారం ప్రాంగణంలో నిర్మించిన నూతన సాఫ్ట్‌వేర్ అభివృద్ధి భవనాన్ని ప్రారంభించడం రాష్ట్ర ఐటీ రంగ ప్రగతిలో కీలక మైలురాయని పేర్కొన్నారు. కొత్త భవనం తెలంగాణ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు, ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో రాష్ట్ర భాగస్వామ్యాన్ని పెంచేందుకు దోహదపడుతుందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఐటీ ఎగుమతులు, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలకు ఈ సంస్థ దోహదపడుతోందని వివరించారు. కార్యక్రమంలో ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ జయేశ్ సంఘ్రాజ్కా, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు సునీల్ కుమార్ ధారేశ్వర్, రాజనీష్ మాల్వియా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నిలాద్రి ప్రసాద్ మిశ్రా, డెవల్‌పమెంట్ సెంటర్ హెడ్ ప్రణబ్ భరద్వాజ్ పాల్గొన్నారు.

# మియాపూర్ భూములు కాపాడింది మేమే

**2015లోనే సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌ను నియమించినం: హరీశ్**

**మియాపూర్ భూములు అమ్ముతామని సీఎం రేవంత్ ప్రకటించడం సిగ్గుచేటు**

**ఆధారాలు సహా 'ఎక్స్'లో పోస్టు చేసిన బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మియాపూర్‌లోని 550 ఎకరాల భూమిని కాపాడింది కేసీఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఆధారాలు చూపుతూ కేసీఆర్‌పై సీఎం రేవంత్ చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. నాటి ప్రభుత్వం భూములను కాపాడితే నేటి కాంగ్రెస్ సర్కార్ వాటిని అమ్ముకొనేందుకు సిద్ధమైందని మండిపడ్డారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పోరాడి కాపాడిన విలువైన ప్రభుత్వ భూమిని.. ఈ రోజు అమ్ముకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగంగా ప్రకటించడం సిగ్గుచేటు' అని నిప్పులు చెరిగారు. మియాపూర్ 550 ఎకరాల వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత, ముఖ్యమంత్రి మీడియా సమావేశం పెట్టి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని సుప్రీంకోర్టు రికార్డులే స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. మియాపూర్ భూ వివాదం 2003లోనే ఎస్ఎల్పీగా సుప్రీంకోర్టుకు చేరిందని గుర్తు చేశారు. 2013లో అది సివిల్ అప్పీల్‌గా మారినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఈ విలువైన భూమి ప్రభుత్వం చేజారిపోకూడదని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ నిశ్చయంతో వ్యవహరించారని గుర్తుచేశారు. 2015లోనే దేశంలోనే అత్యుత్తమ న్యాయవాదుల్లో ఒకరైన సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌ను ప్రత్యేకంగా నియమించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ వివరాలన్నీ సుప్రీంకోర్టు రికార్డుల్లో స్పష్టంగా నమోదయ్యాయని, ప్రజలందరికీ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ 2015 ఏప్రిల్ 7 నుంచి తెలంగాణ ప్రభుత్వం తరఫున మియాపూర్ భూముల రక్షణ కోసం సుప్రీంకోర్టులో వాదిస్తూ వచ్చారని వివరించారు. 2015 నుంచి 2023 వరకు దాదాపు 8 ఏండ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ భూముల పరిరక్షణ కోసం అలుపెరుగని న్యాయపోరాటం చేసినట్టు వివరించారు. మియాపూర్ భూమికి సంబంధించిన ప్రతి పిటిషన్, ప్రతి అఫిడవిట్, సమగ్ర ఆధారాలను సుప్రీంకోర్టు ముందు ఉంచింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు.

### 2023నాటి విజయమే కీలకం

'ఆంధ్రప్రదేశ్ జాగీర్ల రద్దు నిబంధనలు, అతియత్ విచారణ చట్టం కింద ఉన్న సంబంధిత టెర్మినాలజీ, రూల్స్ చర్చించడం సముచితం. ట్రినిటీ ఇన్‌ఫ్రా వెంచర్స్ లిమిటెడ్ వర్సెస్ ఎంఎస్ మూర్తి 2023 ఎస్సీసీ ఆన్‌లైన్ ఎస్సీ 738 కేసులో ఈ కోర్టు ఇచ్చిన తీర్పులోని 93వ పేరా నుంచి కొన్ని సంబంధిత పదజాలాలు ఉదహరించింది' అని సుప్రీంకోర్టు మియాపూర్ భూముల తీర్పులో పేర్కొన్నట్టు హరీశ్ రావు తెలిపారు. మియాపూర్ తీర్పునకు అసలు పునాది ట్రినిటీ ఇన్‌ఫ్రా వెంచర్స్ కేసు తీర్పేనని గుర్తుచేశారు. గోల్డ్ స్టోన్ ప్రసాద్‌కు సంబంధించిన ఆ కేసులో 2023 జూన్ 15న తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందని పేర్కొన్నారు. ఆనాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్నది బీఆర్ఎస్సేనని, ఆ కేసులోనూ ప్రభుత్వం తరఫున వాదించింది అదే వైద్యనాథన్ అని పునరుద్ఘాటించారు. నాడు తాము సాధించిన ఆ విజయమే, ఆ తీర్పులోని చట్టపరమైన అంశాలే నేడు మియాపూర్ భూముల తుది తీర్పునకు బలమైన ఆధారాలయ్యాయని వివరించారు. ఈ రికార్డులన్నీ సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో బహిరంగంగా ఉన్నా, తామేదో సాధించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ ప్రెస్‌మీట్లు పెట్టి గొప్పలకు పోవడం హాస్యాస్పదం, సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రెస్‌మీట్ పెట్టి అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన నిజాలైపోవని చురకలంటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిరంతర పోరాటం వల్లే నేడు మియాపూర్ భూములు పరిరక్షించబడ్డాయని పేర్కొన్నారు.

### రేవంత్ ప్రెస్‌మీట్ వెనుక అసలు కుట్ర వేరే

రేవంత్‌రెడ్డి ప్రెస్‌మీట్ వెనుక అసలు కుట్ర వేరే ఉన్నదని హరీశ్ అనుమానం వ్యక్తంచేశారు. మియాపూర్‌లో ఉన్న ఈ 550 ఎకరాల భూమి విలువ రూ.50 వేల కోట్ల పైమాటేనని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని తెలిపారు. ఈ విలువైన భూములను అమ్ముకోవడానికే ఇప్పుడు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ మేరకు నాడు సుప్రీంకోర్టులో జరిగిన వాదనలు, ప్రభుత్వం తరఫున నియమించిన లాయర్ వివరాలకు సంబంధించిన డాక్యుమెంట్లను హరీశ్ తన ట్వీట్‌కు జత చేశారు.

# కృత్రిమ కొరతపై కఠినచర్యలు

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**బీపీటీ బియ్యం కిలోకు రూ.66కు మించొద్దు: ఉత్తమ్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** అక్రమ నిల్వలు చేసి, కృత్రిమ కొరత సృష్టించి.. బియ్యం ధరలు అడ్డగోలుగా పెంచితే ఉపేక్షించేది లేదని వ్యాపారులు, రైస్‌మిల్లర్లను రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజలు ఎక్కువగా వినియోగించే బీపీటీ బియ్యం ధర కిలోకు రూ.66కు మించకుండా చర్యలు తీసుకోవాలని, ధరలు స్థిరపడే వరకు దాడులు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని కుందన్‌బాగ్ క్యాంపు కార్యాలయంలో పౌరసరఫరాలశాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పెరుగుతున్న బియ్యం ధరలను అదుపులోకి తేవటానికి రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 12 కేసులు నమోదు చేశామని తెలిపారు. రాష్ట్రంలో బియ్యం నిల్వలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. కొరత వస్తుందనే ఆందోళనతో అవసరానికి మించి కొనుగోలుచేసి నిల్వ చేసుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రేషన్ ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు. ఇక్కడ పండిన ధాన్యాన్ని రాష్ట్రంలోని మిల్లుల్లోనే బియ్యంగా మార్చి రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్నామని ఆయన తెలిపారు.

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

**ప్రధాన రహదారులను ముంచెత్తిన వరద**

**ఐటీ కారిడార్, జూబ్లీహిల్స్‌లో భారీగా ట్రాఫిక్ జాం**

**రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలోనూ పలుచోట్ల వర్షం**

**నేడు, రేపు కూడా వర్షాలు: వాతావరణ కేంద్రం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్‌లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గంటపాటు దంచికొట్టిన వర్షంతో ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. రోడ్లపై వరదనీరు నిలిచిపోవడంతో పలు ప్రాంతా ల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. షేక్‌పేట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, బహదూర్‌పురా, చార్మినార్, ఖైరతాబాద్, కూకట్‌పల్లి, రాజేంద్రనగర్, నార్సింగ్‌ప్రాంతాల్లో రహదారులపై మోకాళ్లలోతు వరదనీరు నిలిచిపోయింది. ఐటీ కారిడార్‌లోని మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలితో పాటు మైండ్‌స్పేస్, ఐకియా ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. రాత్రి 8 గంటల వరకు కీసరలో అత్యధికంగా 10.8 సెం.మీ, బహదూర్‌పురాలో 8.2 సెం.మీ, శేరిలింగంపల్లిలో 7.3 సెం.మీ వర్షపా తం నమోదైంది. రాష్ట్రంలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురిసే అవకాశంఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం తెలిపింది. ఆదివారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం,నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడతాయని వెల్లడించింది. ఆ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీచేసింది. మరోవైపు నవంబరు 4 వరకు నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలంగాణ వెదర్‌మ్యాన్ బాలాజీ తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో చాలాచోట్ల శుక్రవారం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఘట్‌కేసర్, అబ్దుల్లాపూర్‌మెట్, గండిపేట, రాజేంద్రనగర్, ఉప్పల్, హయత్‌నగర్, కాప్రా, మొయినాబాద్, శంకరపల్లి, బాలానగర్, కందుకూరు, యాచారం, చేవెళ్ల, మంచాల, బంట్వారం, దుండిగల్, బాచుపల్లి తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి, బీబీనగర్, వలిగొండ, రామన్నపేట, నార్కట్‌పల్లి, చిట్యాల, సూర్యాపేట, నల్లగొండలో భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో కోతలకు సిద్ధమైన వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.



# 'ఫార్ములా' కేసు విచారణకు కేటీఆర్ గైర్హాజరు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఫార్ములా ఈ కారు రేసు కేసు విచారణకు శుక్రవారం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గైర్హాజరయ్యారు. ఈ కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్ వ్యక్తిగత కారణాలతో విచారణకు హాజరు కాలేకపోయారంటూ ఆయన తరఫున న్యాయవాదులు నాంపల్లి ఏసీబీ కోర్టులో అబ్సెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి సహ నిందితులైన ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ మల్లేశ్వర రావులు విచారణకు హాజరయ్యారు. కేటీఆర్ గైర్హాజరైన నేపథ్యంలో తదుపరి విచారణను న్యాయమూర్తి డిసెంబరు 4కు వాయిదా వేశారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో.. పీపీపీ విధానంలో ఎంఆర్ఐ సేవలు

**మహబూబ్‌నగర్ జీజీహెచ్‌లో పైలట్ ప్రాజెక్ట్**

**పీపీపీ విధానంలోనూ ఉచితంగానే: దామోదర**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎంఆర్ఐ సవలను విస్తరించేందుకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానాన్ని అమలు చేయాలని వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదరరాజనర్సింహ అధికారులను ఆదేశించారు. తొలుత మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పైలట్ ప్రాజెక్టుగా ఈ విధానాన్ని ప్రారంభించి, ఆ తర్వాత రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు విస్తరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పీపీపీ విధానంలో కూడా రోగులకు ఈ పరీక్షలు పూర్తిగా ఉచితంగా అందుతాయన్నారు. శుక్రవారం కోఠిలోని టీజీఎంఎస్ఐడీసీ కార్యాలయంలో వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

# మాక్ పార్లమెంటు పేరిట ప్రజాస్వామ్య అవహేళన

**రాజ్యాంగ వ్యవస్థలకు అవమానమే.. కాంగ్రెస్ లక్ష్యం: రాంచందర్‌రావు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఇండీ కూటమి 'మాక్ పార్లమెంటు పేరిట ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలను అవమానించడమే పనిగా పెట్టుకుందని శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాకు చెప్పారు. విద్యార్థులు, యువతరంలో భవిష్యత్తు నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి విద్యా సంస్థల్లో మాక్ అసెంబ్లీ/ పార్లమెంట్ నిర్వహించడం సంప్రదాయమని, కానీ, కాంగ్రెస్ పార్టీ మాత్రం వ్యవస్థలను భ్రష్టు పట్టించడానికే ఇలాంటి నాటకాలాడుతోందని ఎద్దేవా చేశారు. '2010లో వేతనాల పెంపునకు లాలూ ప్రసాద్ యాదవ్, ములాయం సింగ్ యాదవ్.. పార్లమెంటు లోపలే 'మాక్ పార్లమెంటు' నిర్వహిస్తే నాటి లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఒక పవిత్ర దేవాలయం అని హెచ్చరించారు. సోనియాగాంధీ సైతం 'ఏ మాకరీ ఆఫ్ డెమోక్రసీ (ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే)' అని అన్నారన్న రాంచందర్‌రావు.. మరి ఇప్పుడు కాంగ్రెస్ నేతలు 'మాక్ పార్లమెంటు' ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ద్వంద్వ నీతిని, అబద్ధాల ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. మూసీ పునరుజ్జీవనం పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న పబ్లిక్ హియరింగ్ ఒక ప్రహసనమన్నారు. బాధితులు, నిర్వాసితుల్లేకుండా పబ్లిక్ హియరింగ్ ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. బాధితులకు నష్ట పరిహారం, సరైన పునరావాసం కల్పించకుండా ఇళ్లు కూల్చేస్తామంటే తాము చూస్తూ ఊరుకోబోమని తేల్చి చెప్పారు. సర్ ప్రక్రియపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన రాంచందర్‌రావు.. ఈవీఎంలపై అక్కసు వెళ్లగక్కే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి.. వాటి ద్వారా గెలిచిన తమ పదవులకు రాజీనామా చేయాలని సవాల్ చేశారు. కొన్ని నెలల ముందు నిర్ణీత రుసుము చెల్లించి ప్రత్యేక రైళ్లు బుకింగ్ చేసుకోకుండా.. చివరి నిమిషంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యేక రైళ్లను కేటాయించలేదని కాంగ్రెస్ తన వైఫల్యాలను దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్)పై మోపడం క్షమించరాని చర్య అని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సమక్షంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులను పార్టీ జెండాలు కప్పి రాంచందర్‌రావు వారిని బీజేపీలోకి ఆహ్వానించారు.

# క్రీడల్లో ప్రపంచంతో తెలంగాణ పోటీ

**క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి**

**రాష్ట్రానికి మంచి పేరు తేవాలి: మంత్రి పొంగులేటి**

**సత్తుపల్లిలో ముగిసిన రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ టోర్నీ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరిగే క్రీడల్లో తెలంగాణ రాష్ట్రం పోటీపడుతోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మూడురోజులుగా జరుగుతున్న 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ టోర్నీ శుక్రవారం ముగింపు కార్యక్రమానికి హాజరైన ఆయన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ప్రపంచంతో పోటీపడేలా స్పోర్ట్స్ హబ్‌ను నిర్మిస్తోందన్నారు. భవిష్యత్తులో దేశంతో పాటు ప్రపంచంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉండేలా ప్రణాళికలలు రూపొందిస్తున్నామని చెప్పారు. జాతీయ స్థాయిలో ఎంపికయ్యే వారంతా అక్కడ రాణించి రాష్ట్రానికి మంచి పేరు తేవాలన్నారు. క్రీడారంగాన్ని ప్రోత్సహించే క్రమంలోనే సత్తుపల్లి మునిసిపాలిటీలో రూ.2కోట్ల వ్యయంతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు.

### ప్రభుత్వ భూముల్ని ఆక్రమిస్తే ఉపేక్షించం

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఓవైపు కఠిన చర్యలు తీసుకుంటూనే.. మరోవైపు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన న్యాయపోరాటం చేస్తోందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల్ని ఎవరైనా ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. హైదరాబాద్ కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల విలువైన భూమికి సంబంధించి సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు రావడం ప్రభుత్వ భూముల పరిరక్షణలో కీలక విజయమని తెలిపారు. తాజాగా మియాపూర్ భూములపైనా సుప్రీంకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇవ్వడం ప్రజాప్రభుత్వం చేపట్టిన న్యాయపోరాటానికి మరో బలమైన నిదర్శనమని ఆయన అన్నారు.



# అన్నింటినీ కరువు మండలాలుగా ప్రకటించాలి

## అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఎల్‌నినో కారణంగా రాష్ట్రం మొత్తం కరువు కోరల్లో చిక్కుకుంటే.. ప్రభుత్వం 365 మండలాలను మాత్రమే కరువు ప్రాంతాలుగా ప్రకటించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. మిగిలిన మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్)లో శుక్రవారం జరిగిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతు దినోత్సవాన్ని ప్రారంభించి.. రైతులు, శాస్త్రవేత్తలనుద్దేశించి మాట్లాడారు. రైతులకు నెలకు రూ.12 వేల ఆదాయం కూడా రావడం లేదని, సంవత్సరానికి ఒక రైతు రూ.1.5 లక్షలు మాత్రమే సంపాదిస్తున్నాడని చెప్పారు. అదే ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నెలకు రూ.2 లక్షలు సంపాదిస్తున్నాడని అన్నారు. రైతులకు చేయూతనివ్వడానికే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2019 నుంచి అమలు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో 30 లక్షల మందికి పైగా రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అంతకుముందు ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ.. బియ్యం ఎగుమతుల ద్వారా దేశం ఏటా రూ.1,000 కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని సాధిస్తోందని తెలిపారు.

## బీజేపీతో పొత్తుకు బీఆర్ఎస్ తహతహ

### అందుకే చంద్రబాబుపై కేటీఆర్, హరీశ్ పొగడ్తలు: మహేశ్‌గౌడ్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** బీజేపీతో పొత్తుకు బీఆర్ఎస్ తహతహలాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ అన్నారు. టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబుతోనూ సయోధ్యకు ప్రయత్నిస్తోందని అందులో భాగంగానే చంద్రబాబును ప్రసన్నం చేసుకునే యత్నాల్లో కేటీఆర్, హరీశ్ రావులు ఉన్నారని పేర్కొన్నారు. అందుకే ఏ నోటితోనైతే చంద్రబాబును వారు అనరాని మాటలు అన్నారో.. అదే నోటితో ఇప్పుడు తెగ పొగిడేస్తున్నారని శుక్రవారం ఓ ప్రకటనలో విమర్శించారు. బీఆర్ఎస్‌కు దమ్ముంటే వెంటనే రెండు పట్టభద్రుల స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలని ఆయన సవాల్ విసిరారు. మియాపూర్ భూములపైన సుప్రీం కోర్టు తీర్పు మాజీ సీఎం కేసీఆర్‌కు చెంపపెట్టు అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ అన్నారు. రూ.50 వేల కోట్ల విలువైన ఈ ప్రభుత్వ భూములను కాపాడిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. హరీశ్‌రావును కాళేశ్వరం గేట్లకు కట్టేసి కొట్టినా తప్పు లేదని ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. ప్రభుత్వ భూములను కుటుంబ సభ్యులు, అనుచరులకు కట్టబెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదైతే.. లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించిన ఘనత తమ ప్రజాప్రభుత్వానిదని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు.

## హైదరాబాద్‌కు వచ్చేముందు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### జనగణనలో బీసీ కులగణననూ చేర్చాలి.. అమిత్‌షాకు మంత్రి పొన్నం డిమాండ్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కేంద్ర హోం మంత్రిగా అమిత్‌షా హైదరాబాద్‌కు రావచ్చునని.. అయితే దానికి ముందు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, అమరవీరుల త్యాగాలపై పార్లమెంటు సాక్షిగా అవమానకరంగా మాట్లాడినందుకు ఆయన, ప్రధాని మోదీ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. మణిపూర్, ఈశాన్య రాష్ట్రాల్లో అల్లర్లు, చైనా సరిహద్దు సమస్యలు వంటి కీలక అంశాలను గాలికొదిలేసి, ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసమే అమిత్‌షా పర్యటిస్తున్నారన్నారు. బీసీల స్థితిగతులు మెరుగుపడాలన్నా, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నా కులాల వారీ గణాంకాలు తప్పనిసరి అన్నారు. జగనణనలో బీసీ కులగణననూ చేర్చాలంటూ తెలంగాణ బీసీ సంక్షేమ మంత్రిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అధికారికంగా లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ బీజేపీ బీసీ నాయకులు లక్ష్మణ్, బండి సంజయ్, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్ తదితరులకు చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేర్చాలని అమిత్ షాపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. కాగా.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఇండీ కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో నవంబర్ 1న జరగనున్న 'ఓట్ బచావో – దేశ్ బచావో' ర్యాలీలో పాల్గొనేందుకు తెలంగాణ కాంగ్రెస్ నుంచి మండల, బ్లాక్ అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్లు, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్లు సహా ముఖ్య నాయకులందరూ ఢిల్లీకి తరలివెళ్తున్నట్లు చెప్పారు. రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, న్యాయ వ్యవస్థకు తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చిన భార్య

### మద్యం తాగించి నైలాన్ తాడుతో హత్య

### అనంతరం మృతదేహాన్ని చెరువులో పడేసి పరారీ

### పోలీసుల దర్యాప్తు.. భార్య, ఇద్దరు నిందితుల అరెస్టు

### కామారెడ్డి జిల్లా హన్మాజీపేటలో వీడిన హత్య కేసు మిస్టరీ

**బాన్సువాడ, అక్టోబరు 30 :** వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఓ మహిళ తన ప్రియుడితో కలిసి పథకం ప్రకారం భర్తను హతమార్చింది. అనంతరం మృతదేహాన్ని చెరువులో పడేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం హన్మాజీపేటలో జరిగిన గుమ్మడి కాశీరాం (26) హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో మృతుడి భార్య గుమ్మడి సవితతో పాటు చింతకింద రాము, పసుపుల సంతోష్‌లను అరెస్టు చేశారు. శుక్రవారం బాన్సువాడ డీఎస్పీ విఠల్‌రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. కాశీరాం భార్య సవితకు పసుపుల సంతోష్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భర్త అడ్డు తొలగించుకోవాలని భావించిన సవిత.. సంతోష్‌తో పాటు చింతకింద రాముతో కలిసి హత్యకు పథకం వేసింది. ఇందులో భాగంగా సంతోష్, రాము ఈనెల 23న రాత్రి కాశీరాంను మద్యం తాగుదామని చెప్పి గ్రామ శివారులోని పచ్చేరు చెరువు వద్దకు తీసుకెళ్లారు. కాశీరాం మద్యం మత్తులో ఉండగా రాము, సంతోష్ నైలాన్ తాడుతో అతడి మెడకు ఉరి బిగించి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని చెరువులో పడవేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాశీరాం అనుమానాస్పద మృతిపై అతడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నివేదిక, ఇతర ఆధారాల ఆధారంగా అది హత్యగా నిర్ధారించారు. సాంకేతిక ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను విశ్లేషించి సవిత, సంతోష్, రాముల పాత్రను గుర్తించారు. శుక్రవారం ముగ్గురినీ అరెస్టు చేసి, వారి నుంచి సెల్‌ఫోన్లు, ఇతర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు.

# ఉపగ్రహం దిగ్విజయం

### ఎన్‌వీఎస్ -3 ఉపగ్రహం నింగిలోకి

### జీఎస్ఎల్వీ-ఎఫ్18 ప్రయోగం దిగ్విజయం

### 20 నిమిషాల్లోనే కక్ష్యలోకి



**శ్రీహరికోట:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. గగనతలంలో మన దిక్సూచి సేవల కోసం ఉద్దేశించిన రెండోతరం నావిగేషన్ ఉపగ్రహ సిరీస్‌లో మూడోదైన ఎన్‌వీఎస్ -03 (నావిక్-3) ఉపగ్రహం దిగ్విజయంగా కక్ష్యలోకి చేరింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి శుక్రవారం రాత్రి 11:51 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ఎగిరిన జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ఎన్‌వీఎస-03 ఉపగ్రహాన్ని నిర్దిష్ట కక్ష్యలోకి చేర్చింది. రాకెట్ తన మూడు దశలను సునాయాసంగా పూర్తి చేసుకుని 2,250 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని 18 నిమిషాల 45 సెకన్లలోనేకక్ష్యలో విడిచిపెట్టింది. అంతకుముందు గురువారం రాత్రి 11:51 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 24 గంటలు నిర్విఘ్నంగా కొనసాగింది. అనంతరం షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ శుక్రవారం రాత్రి 11:51 గంటలకు అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. రాకెట్ తన గమనం శాస్త్రవేత్తలు డిజైన్ చేసిన గమ్యాన్ని పూర్తిచేసుకొన్న అనంతరం ఎన్‌వీఎస్ -03 ఉపగ్రహాన్ని భూస్థిర బదిలీ కక్ష్య (జీటీవో)లో ప్రవేశపెట్టింది. ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలోకి చేరిన వెంటనే మిషన్ కంట్రోల్ సెంటర్‌లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. అక్కడి నుంచి రాకెట్ గమనాన్ని పర్యవేక్షిస్తున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ విజయవంతమైనట్టు ప్రకటించారు. సహచర శాస్త్రవేత్తలను ఆలింగనం చేసుకొని ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా నారాయణన్ మాట్లాడుతూ... ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని అనుకున్నట్టుగానే నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టగలిగామని తెలిపారు. ఈ ప్రయోగం కోసం శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడ్డారని.. ఇది సమష్టి విజయమని అన్నారు. ఈ విజయం ఇస్రో చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. కాగా, కక్ష్యలోకి చేరిన ఉపగ్రహం స్థిరంగా ఉన్నట్లు బెంగుళూరులోని హసన్ మాస్టర్ కంట్రోల్ సెంటర్ గ్రౌండ్ స్టేషన్‌కు సిగ్నల్స్ అందాయి. ఎన్‌వీఎస్ -03 ఉపగ్రహ విజయంతో మరింత కచ్చితమైన నావిగేషన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

## గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో తప్పినా.. ఇబ్బంది లేదు: సీబీఎస్ఈ

### వాటి స్థానంలో వృత్తివిద్యా పాఠ్యాంశం

### 10వ తరగతి విద్యార్థులకు వర్తింపు

**న్యూఢిల్లీ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) పదో తరగతి విద్యార్థులకు తీపికబురు చెప్పింది. 10వ తరగతి చదువుతున్న వారు.. గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో ఉత్తీర్ణతా మార్కులు సంపాయించుకోలేక ఆయా పరీక్షల్లో తప్పినప్పటికీ.. ఇబ్బంది లేదని పేర్కొంది. వాటి స్థానంలో 22 నైపుణ్యాభివృద్ధి సబ్జెక్టుల్లో నచ్చిన వాటిని ఎంపిక చేసుకుని ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ మేరకు నూతన నిబంధనలు తీసుకువచ్చినట్టు సీబీఎస్ఈ వివరించింది. ఈ విధానం 2028 పరీక్షలకు వర్తించనుందని పేర్కొంది. పదోతరగతి విద్యార్థులు కచ్చితంగా 5 సబ్జెక్టులను చదవాల్సి ఉంటుంది. వాటిలో పరీక్షలు రాయాల్సి ఉంటుంది. అలానే ఆప్షనల్‌గా వృత్తినైపుణ్య కోర్సును సబ్జెక్టుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ గణితం, సైన్స్, సోషల్ సైన్స్ పరీక్షల్లో తప్పితే.. వృత్తినైపుణ్య సబ్జెక్టును ప్రత్యామ్నాయంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం 9వ తరగతి చదువుతూ.. వచ్చే 2027-28లో పదిలోకి ప్రవేశించే వారికి ఈ నిబంధన వర్తించనుందని అధికారులు విడుదల చేసిన సర్క్యులర్‌లో వివరించారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న వారికి ఈ నిబంధన వర్తించదని తెలిపారు. ఇదిలావుంటే, 9వ తరగతి పాఠ్యాంశాల్లో సవరణ చేశారు. వృత్తి విద్యను తప్పనిసరిగా కొనసాగించనున్నారు. అలాగే కొన్ని పాఠ్యాంశాలను తొలగించారు. ప్రస్తుతం(2026-27) 9వ తరగతి చదువుతున్న వారికి ఈ సవరణలు వెంటనే అమల్లోకి వస్తాయని సీబీఎస్ఈ అధికారులు తెలిపారు. సమాజంలోని వ్యక్తులు, కంప్యూటేషనల్ థింకింగ్(సీటీ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వంటివి పాఠ్యాంశాల్లో ఉండబోవని పేర్కొన్నారు. ప్రస్తుతం 9వ తరగతి చదవుతున్న విద్యార్థులు 10వ తరగతికి చేరుకున్నప్పుడు వారికి 'పర్యావరణ విద్య' పాఠ్యాంశం ఉండదని తెలిపారు. ఇక, వృత్తివిద్య పాఠ్యాంశం ప్రస్తుత 9వ తరగతిలో కొనసాగడంతోపాటు 10వ తరగతిలో తప్పనిసరి పాఠ్యాంశంగా ఉంటుందని వివరించారు. ఈ క్రమంలో 'కౌశల్ వికాశ్'(నైపుణ్యాభివృద్ధి)లోని 22 నైపుణ్య పాఠ్యాంశాలలో విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టును ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఈ మార్పులు ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తాయని అధికారులు వివరించారు.

## న్యాయమూర్తులు లక్ష్యంగా నిర్వహించే బహిరంగ సభలకు అనుమతి వద్దు

### ఆన్‌లైన్‌లో విమర్శలపై తక్షణం చర్యలు: మద్రాస్ హైకోర్టు

**చెన్నై:** పదవిలో ఉన్న న్యాయమూర్తులను వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకుని, వారిని కించపరిచే, లేదా భయభ్రాంతులకు గురిచేసే ఉద్దేశంతో నిర్వహించే ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ప్రదర్శనలకు అనుమతి ఇవ్వరాదని మద్రాస్ హైకోర్టు తమిళనాడు పోలీస్ శాఖను ఆదేశించింది. ఒకవేళ ఇతర కారణాలతో అనుమతి పొందిన సమావేశం.. న్యాయమూర్తులపై వ్యక్తిగత విమర్శలకు దిగితే సంబంధిత అధికారులు వెంటనే ఆ కార్యక్రమాన్ని నిలిపివేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. పదవిలో ఉన్న న్యాయమూర్తులను ఆన్‌లైన్ కంటెంట్ ద్వారా భయభ్రాంతులకు గురిచేసే నేరపూరిత చర్యలు జరుగకుండా చూడాలని, అలాంటి ఉల్లంఘనలు జరిగినపక్షంలో సైబర్‌క్రైం విభాగం చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. మన న్యాయసంస్థల భద్రతకు, సమగ్రతకు ముప్పు కలిగించేలా బహిరంగ ప్రదేశాలు, లేదా డిజిటల్ నెట్‌వర్క్‌లను ఎవరూ ఉపయోగించకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేసింది. మత మార్పిడి జరిగినంత మాత్రాన ఒక వ్యక్తి వెనుకబడిన తరగతికి చెందిన ప్రయోజనాలను పొందలేరంటూ హైకోర్టు మదురై ధర్మాసనం గత జూన్‌లో ఇచ్చిన తీర్పును ఉద్దేశించి కొంతమంది వ్యక్తులు, కొన్ని సంస్థలు న్యాయమూర్తులపై వ్యక్తిగత విమర్శలు, దూషణలకు దిగారని, అలాంటి వారిపై చర్యలు చేపట్టాలంటూ చెన్నైకి చెందిన కార్తికేయన్ అనే వ్యక్తి ఇటీవల దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ చేపట్టిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌ఏ ధర్మాధికారి, న్యాయమూర్తి జస్టిస్ జి.అరుళ్ మురుగన్‌తో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది. నిజమైన న్యాయ స్వతంత్రత అంటే న్యాయమూర్తులు తమ ముందున్న చట్టం, వాస్తవాల ఆధారంగా మాత్రమే కేసులపై నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను కలిగి ఉండాలని అభిప్రాయపడింది.

## దుబాయ్, సింగపూర్‌లలో యూపీఐ చెల్లింపులకు వీలు



**న్యూఢిల్లీ :** దుబాయ్, సింగపూర్‌లకు వెళ్లే భారత పర్యాటకులు అక్కడి సందర్శనీయ కేంద్రాల్లో యూపీఐ ద్వారా చెల్లింపులు జరుపుకోవచ్చని శుక్రవారం కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా, సింగపూర్‌లోని యూనివర్సల్ స్టూడియోస్, సింగపూర్ ఓషనేరియం, అండ్వంచర్ కోవ్ వాటర్ పార్క్ వంటి సందర్శనీయ ప్రాంతాల టిక్కెట్లను ఆన్‌లైన్ ద్వారా యూపీఐ సాయంతో బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఇప్పటికే ఫ్రాన్స్‌లోని ఈఫిల్ టవర్ సందర్శనన టిక్కెట్లను యూపీఐ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉంది. సింగపూర్, యూఏఈలతో పాటు పది దేశాలు యూపీఐ ద్వారా చెల్లింపులను అంగీకరిస్తున్నాయి. 11వ దేశంగా ఉజ్బెకిస్థాన్ చేరే అవకాశం ఉంది.

# దేశం సంక్షోభంలో ఉంటే విపక్షాలకు సంతోషం

### నా ప్రతిష్ఠ దిగజార్చడమే లక్ష్యంగా దేశంలో గందరగోళానికి ప్రయత్నాలు.. ప్రధాని మోదీ

### ఎరువుల కొరతంటూ నాడు దొంగ క్యూలైన్లు.. గ్యాస్ దొరకదంటూ గృహిణుల్లో అభద్రత

### కానీ, మాటిచ్చినట్టు రైతుల వెంటే నిలబడ్డా.. చివరి శ్వాస వరకు దేశ సేవలోనే ఉంటా..

### 'మోదీ తండ్రి కూడా వెళ్లాల్సిందే' అంటూ ఖర్గే చేసిన వ్యాఖ్యలకు ప్రధాని కౌంటర్

### 10 కోట్లమంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,000 కోట్ల పీఎం కిసాన్ నిధులు



**న్యూఢిల్లీ :** దేశం సంక్షోభంలో ఉంటే విపక్షాలు సంతోషిస్తాయంటూ ప్రధాని మోదీ మండిపడ్డారు. గుజరాత్‌లోని బనస్కాంత జిల్లా భీల్డీ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతుల ఖాతాల్లో నగదును జమ చేశారు. నవంబరు 1న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో విపక్షాలు తలపెట్టిన ధర్నా, 'మోదీకా బాప్‌బీ జాయేగా (మోదీ తండ్రి కూడా వెళ్లాల్సిందే) అంటూ ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి ఆయన తీవ్రస్వరంతో విరుచుకుపడ్డారు. చివరి శ్వాస వరకు దేశ ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. పశ్చిమాసియా యుద్ధ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచమంతా సంక్షోభంలో ఉన్న సమయంలో, దేశంలోని రైతులు, మహిళల్లో భయాందోళనలను వ్యాప్తి చేస్తున్నాయంటూ విపక్షాలపై ఆగ్రహించారు. "దేశం బాధలు పడుతుంటే వారికి బాగుంటుంది. దేశ సంకట స్థితి వారికి సంతోషాన్ని కలిగిస్తుంది" అంటూ మోదీ మండిపడ్డారు. దేశ ఇంధన భద్రతతోపాటు క్రిమి సంహారకాల దిగుమతిపై గల్ఫ్ సంక్షోభం తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ గడ్డుపరిస్థితిని దేశం ఒక్కతాటిపైకి వచ్చి ఎదుర్కొంటుండగా, ఎరువుల కొరత గురించి కొంతమంది తప్పుడు వదంతులు వ్యాప్తి చేస్తున్నారని మోదీ మండిపడ్డారు. దొంగ క్యూలైన్లు వారే సృష్టించి రైతుల్లో భయాందోళనలు వ్యాప్తి చేశారన్నారు. దేశంలో గందరగోళం సృష్టించడం ద్వారా తన ప్రతిష్ఠను దెబ్బతీయాలని విపక్షాలు ప్రయత్నిస్తున్నాయంటూ మండిపడ్డారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో గల్ఫ్ ఉద్రిక్తతలు మొదలైన కొత్తల్లో, ఇందుకు విఫల ప్రయత్నం చేశాయన్నారు. "గ్యాస్ దొరికే పరిస్థితి ఇక లేదు...వంట ఎలా చేసుకుంటారు.. సకాలంలో పిల్లలను బడులకు ఎలా పంపిస్తారంటూ గృహిణులను భయపెట్టారని, ఎరువులపై రైతులను ఆందోళనకు గురిచేశారన్నారు. "రైతులకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చా. మాట ఇచ్చినట్టే యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ఎక్కడా ఎరువులకు కొరత రానీయలేదు. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎరువులు, రసాయనాల ధరలు పెరిగినప్పటికీ ఆ భారం రైతులపై పడకుండా చూశామన్నారు. "అంతర్జాతీయ మార్కెట్‌లో రూ. 3 వేలు ఉన్న బస్తా యూరియాను, మనం ఇక్కడ రూ.300 కన్నా తక్కువకే ఇస్తున్నాం. రూ. 5000 ఉన్న డీఏపీని మన రైతులు రూ.1,350కే అందుకుంటున్నారు. వివిధ పథకాల ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా రైతాంగం రూ.ఐదు లక్షల కోట్ల మేర లబ్ధి పొందింది." అని వివరించారు. గుజరాత్ డిప్యూటీ సీఎం హర్ష సంఘ్వీ మాట్లాడుతూ.. 'మోదీ కహీ నహీ జాయేగా' (మోదీ ఎక్కడకూ వెళ్లరు) అంటూ నినదించారు. ఆ వెంటనే సభలోని వారంతా దాన్ని అందుకుని.. పెద్ద ఎత్తున నినదించారు.

### రైతుల ఖాతాల్లో నగదు జమ

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 24వ విడతలో భాగంగా రూ. 18,000 కోట్లను రైతుల ఖాతాల్లో ప్రధాని మోదీ జమ చేశారు. దేశవ్యాప్తంగా 10 కోట్లమంది రైతులకు ఈ పథకం లబ్ధి చేకూర్చింది. ఇందులో గుజరాత్‌కు చెందిన యాభై లక్షలమంది వెయ్యి కోట్ల విలువైన ప్రయోజనం పొందారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

## పట్టభద్రుల ఓటరు నమోదు ప్ర క్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత : మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**



**శాలిగౌరారం :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో తీ వ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రాబోయే నల్లగొండ--ఖమ్మం--వ రంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎ న్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రే ణులంతా సమష్టిగా కృషి చేయా లని మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం శాలిగౌరారం మండలం పెర్కకొండారం లో నిర్వహించిన పట్ట భద్రుల ఓటరు నమోదు సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అ తిథిగా హాజరై మాట్లాడారు. మూడు జిల్లాల ఎమ్మెల్సీ పరిధి లో సుమారు 34 నియోజకవర్గా లు ఉన్న నేపథ్యంలో ఓటు హ క్కు కలిగిన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చే యించే బాధ్యత పార్టీ నాయకు లు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో పట్టభద్రుల ఇళ్ల కు స్వయంగా వెళ్లి ఓటరు నమో దు ప్రక్రియను పూర్తి చేయించా ల ని, ఈ విషయంలో ఏమాత్రం ని ర్లక్ష్యం వహించవద్దని సూచించా రు. ఓటరు నమోదు విధానంపై నాయకులకు సమగ్రంగా వివరించారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్ అందించడంలో, నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గాదరి కిషోర్ వి మర్శించారు. చేసిన పనులకు బి ల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్ట ర్లు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయా లని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంక టేశ్వర్లు,మండలం పార్టీ అధ్యక్షులు అయితగోని వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి చాడ హతీష్ రెడ్డి,నాయకులు కట్టా వెంకటరెడ్డి, మామిడి సర్వయ్య, గుండా శ్రీనివాస్,మాచర్ల అంజయ్య,దుబ్బ వెంకన్న,నూక జానయ్యమామిడి రమేష్,,కళ్ళేట్లపల్లి వీరయ్య, యామగోని వెంకన్న, బసవరాజు, రాచకొండ గణేష్,దార అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కోదాడ డీఎల్పీఓ పార్థ సారథి గారు



**ప్రజా దీవెన కోదాడ :** మండల పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీలో శుక్రవారం కోదాడ డీఎల్పీఓ పార్థ సారథి సందర్శించి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఈ పరిశీలనలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి వారి వ్యక్తిగత అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సర్పంచ్‌కు, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడా అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా డ్రైనేజీలు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య గారు, గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ జయసింహారెడ్డి , వార్డు మెంబర్ ఖాజా మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జలసిరి పనులు విరివిగా చేపట్టాలి



**శాలిగౌరారం:** ఎల్ నినో ప్రభావం నుంచి బయటపడాలంటే జలసిరి పనులను విరివిగా చేపట్టాలని శాలిగౌరారం ఎంపీడీవో బంగారు విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మాదారం(కలాన్) రైతు వేదికలో మేట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 30 జాబ్ కార్డులకు ఒకరి చొప్పున మేట్లను ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నామని, వీబీజీ రామ్ జీ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఉపాధి కూలీలకు కొలతలపై టీఏలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో జంగమ్మ, ఇన్‌చార్జి ఈసీ నాగారం నరేష్, టీఏ రవికిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ దిశగా మరో కీలక అడుగు

**నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్య**
**సాగర్ రోడ్డుపై ఆరులైన్ల రహదారి**
**రూ.20 కోట్లతో 3.5 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన**
**ఏడాదిలో నల్లగొండ రూపురేఖలు మారుస్తాం**



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీ ర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి ప నులకు వేగం పెంచుతున్నామని న గర మేయర్ బుర్రి చైతన్య శ్రీ ని వాసరెడ్డి వెల్లడించారు. పార్టీల క తీతంగా నగరంలోని అన్ని డివిజ న్లలో సమానంగా అభివృద్ధి పను లు చేపడుతున్నామని స్పష్టం చే శారు. రాబోయే ఏడాదిలో నల్ల గొండ నగర రూపురేఖలు మారే లా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స హకారంతో సాగర్ రోడ్డులో వైఎ స్సార్ విగ్రహం నుంచి చర్లగౌరా రం రోడ్డు వరకు సుమారు 3.5 కి లోమీటర్ల మేర చేపట్టనున్న ఆరు లైన్ల రహదారి విస్తరణ పనులకు శు క్రవారం మేయర్ శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ.. సాగర్ రోడ్డులో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయనే విషయం తమ దృష్టికి రావడంతో ఇటీవల స్వయంగా రహదారిని పరిశీలించామని చె ప్పారు. ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలకు శాశ్వ త పరిష్కారం చూపేలా డివైడర్, సెంట్రల్ లైటింగ్‌తో ఆరు లైన్ల ర హదారిని నిర్మించేందుకు చర్య లు చేపట్టినట్లు వివరించారు. ఈ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగానే ఆయన సానుకూలంగా స్పందిం చి ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ .20 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. నగరంలో ఇప్పటికే కోట్లాది రూ పాయలతో పలు అభివృద్ధి పను లు కొనసాగుతున్నాయని పేర్కొ న్నారు. పానగల్‌లోని చాయా సో మేశ్వరాలయ అభివృద్ధికి ఇటీ వల మంత్రి రూ.20 కోట్లు మం జూరు చేశారని గుర్తుచేశారు. పా నగల్ నుంచి డీఈఓ కార్యాల యం వరకు రహదారి విస్తరణ పనులు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా నల్లగొండలో పర్యాటక, ఆధ్యా త్మిక రంగాలకు మరింత ప్రాధా న్యతనిస్తూ బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ గుట్టలకు ఘాట్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. మంత్రి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆధు నిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడమే త మ లక్ష్యమని మేయర్ పేర్కొన్నా రు. అభివృద్ధి పనుల్లో ఏ ఒక్క డి విజన్‌ను నిర్లక్ష్యం చేయబోమని స్పష్టం చేశారు. నగరాభివృద్ధికి ని ధులు మంజూరు చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పాల క వర్గం, పట్టణ ప్రజల తరఫున ప్ర త్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు

నల్లగొండ మాజీ జెడ్పీటీసీ, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు గు మ్ముల మోహన్ రెడ్డి మాట్లాడు తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరె డ్డి సహకారంతో నల్లగొండ పట్ట ణంలో సుమారు రూ.2 వేల కోట్ల తో వివిధ అభివృద్ధి పనులు కొన సాగుతున్నాయని తెలిపారు. సా గర్ రోడ్డులో 3.5 కిలోమీటర్ల ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి ఆ ర్ అండ్ బీ శాఖ ద్వారా రూ.20 కోట్లు మంజూరయ్యాయని వివ రించారు. రాబోయే ఏడాదిలో నల్లగొండ న గరంలో అభివృద్ధి స్పష్టంగా కని పిస్తుందని, పట్టణ రూపురేఖల్లో గణనీయమైన మార్పులు వస్తా యని ధీమా వ్యక్తం చేశారు. కో ట్లాది రూపాయలతో అభివృద్ధి ప నులు జరుగుతున్నప్పటికీ ప్రతి పక్షాలు వాస్తవాలను విస్మరించి సోషల్ మీడియాను వేదికగా చే సుకుని అసత్య ప్రచారాలకు పా ల్పడుతున్నాయని విమర్శిం చా రు. ప్రజావిశ్వాసం కోల్పోయిన ప్ర తిపక్షాల ప్రచారాన్ని ప్రజలు న మ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్, మాజీ ము న్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని ర మేష్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ పా లకూరి సుమలత సంతోష్, ప ట్ట ణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీని వాస్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు గుండబోయిన వెంకన్న యాదవ్, మామిడి కార్తీక్, రేగట్ట లింగస్వా మి గౌడ్, ఇటికాల శ్రీనివాస్, ఏదు ళ్ళ శ్రీధర్ రెడ్డి, వజ్జ రమేష్ యా దవ్, ప్రదీప్ నాయక్, చిన్నాల జా నయ్య, దీప్లా నాయక్, పిల్లి కృ ష్ణంరాజు, సట్టు శంకర్, జూలకం టి శ్రీనివాస్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.





# జానారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు

**డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత బహిరంగ లేఖ,**
**24 గంటల్లో బేషరతుగా క్షమా పణ చెప్పాలి**
**లేకుంటే పాదయాత్రలో నిరసన లు తప్పవు**



**ప్రజా దీవెన, నల్లగొండ:** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సీఎ ల్పీ నేత కుందూరు జానారెడ్డిపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్య లు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. జానారెడ్డి వ్యక్తి త్వం, రాజకీయ చరిత్రను కించప రిచేలా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత స్ప ష్టం చేశారు. ఈ మేరకు తీన్మార్ మల్లన్నకు ఆయన బహిరంగ లే ఖ విడుదల చేశారు.ఐదు దశా బ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన జానారెడ్డి అజాతశ త్రు వుగా ప్రజల్లో గుర్తింపు పొందార ని కైలాష్ నేత పేర్కొన్నారు. హిం సకు, హత్యా రాజకీయాలకు దూరంగా ఉంటూ నల్లగొండ జి ల్లాలో ఆదర్శవంతమైన రాజకీ య సంస్కృతిని నెలకొల్పిన నా యకుడని కొనియాడారు. ప్రత్య ర్థులు సైతం సహాయం కోరితే ఆ దుకునే మానవతావాది అని వివ రించారు.

### నక్సలైట్ల పునరావాసంలో కీలక పాత్ర

సాంబశివుడితో పాటు పలువు రు నక్సలైట్లను జనజీవన స్రవం తిలోకి తీసుకురావడంలో జానా రెడ్డి కీలక పాత్ర పోషించారని కై లాష్ నేత గుర్తుచేశారు. వారికి పునరావాసం కల్పించడంతో పా టు కేసుల పరిష్కారానికి కృషి చే సిన మానవతావాదిగా నిలిచా ర ని పేర్కొన్నారు. అలాంటి నాయ కుడిపై విమర్శలు చేయడం తగ దన్నారు.

### బలహీన వర్గాలకు అండగా నిలి చిన నాయకుడు

బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యు న్నతికి జానారెడ్డి విశేషంగా కృషి చేశారని కైలాష్ నేత పేర్కొన్నా రు. తనలాంటి పేద బీసీ కుటుం బానికి చెందిన వ్యక్తికి నల్లగొండ డీసీసీ అధ్యక్ష పదవి దక్కేలా ప్రో త్సహించింది కూడా జానారెడ్డేన ని వెల్లడించారు. బాలు నాయక్, శంకర్ నాయక్, కొండేటి మల్ల య్య వంటి నాయకులకు రాజకీ యంగా మార్గదర్శకత్వం వహిం చారని తెలిపారు.బీసీ రిజర్వే షన్ల అంశంలో జానారెడ్డిపై అస త్య ఆరోపణలు చేయడం సరికా దని, బహుజనుల పక్షాన నిలిచి న ఆయన సేవలను గుర్తించాల ని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నిక ల సమయంలో తీన్మార్ మల్లన్న కు జానారెడ్డి ఆర్థికంగా సహకరిం చిన విషయాన్ని కూడా మర్చి పో వద్దని ప్రశ్నించారు.

### అభివృద్ధికి చిరునామా జానారెడ్డి

నల్లగొండ జిల్లా తాగునీరు, సాగు నీటి అవసరాలను తీర్చేందుకు పాలకులను ఒప్పించి అనేక అ భివృద్ధి పథకాలు తీసుకురావ డంలో జానారెడ్డి కీలక పాత్ర పో షించారని కైలాష్ నేత తెలిపారు. నిరాడంబర జీవనం, అవినీతి మరకలేని రాజకీయ ప్రస్థానం ఆ యన ప్రత్యేకతలని పేర్కొన్నారు. రాజకీయ ప్రచారం కోసం వ్యక్తిగ త విమర్శలకు దిగడం తగదని, బీసీల రాజకీయ ఐక్యతకు కృషి చేయాల్సిన సమయంలో సీని యర్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకర మని అన్నారు.

### క్షమాపణ చెప్పకుంటే నిరసనలు

జానారెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, ఆయ నకు, నల్లగొండ జిల్లా ప్రజలకు24 గంటల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని పున్న కైలాష్ నేత డి మాండ్ చేశారు. లేనిపక్షంలో తీ న్మార్ మల్లన్న చేపడుతున్న పాద యాత్రలో కాంగ్రెస్ కార్యకర్తలు, జానారెడ్డి అభిమానుల నుంచి ని రసనలు ఎదుర్కోవాల్సి వస్తుంద ని హెచ్చరించారు. బీసీ రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా పాదయాత్ర చేస్తున్నా రా? లేక బీసీల రాజకీయ భవి ష్యత్తును దెబ్బతీసేలా వ్యవహరి స్తున్నారా? అని ఆయన ప్రశ్నిం చారు. ఇకనైనా అసత్య ప్రచారా లు, వ్యక్తిగత విమర్శలు మాను కోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్, శాలిగౌరారం మండల అధ్యక్షుడు చింత ధనుంజయ్, జిల్లా ఉపా ధ్యక్షుడు ఎండీ ముంతాజ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీం దర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, వేముల గోపీనాథ్, మట్టపల్లి నాగరాజ్, జ మ్మూ అశోక్, ఆకటి సైదులు, ఎం డీ అజీజ్ తదితరులు పాల్గొన్నా రు.

# ఎల్‌నినో సవాళ్లను సమిష్టి కృషితో ఎదుర్కొందాం

**ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సాగాలి**

**యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయా లి**

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి**



**ప్రజా దీవెన, మిర్యాలగూడ:** రా బోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావం తో ఎదురయ్యే వాతావరణ, నీటి ఎద్దడి సవాళ్లను ప్రజలు, ప్రజాప్ర తినిధులు, అధికారులు సమష్టి గా కృషి చేసి సమర్థవంతంగా ఎ దుర్కోవాలని మిర్యాలగూడ ఎ మ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపు నిచ్చారు. ముందస్తు ప్రణాళిక లు, ప్రజల్లో అవగాహన, నీటి పొ దుపు చర్యలతో ఎల్‌నినో ప్రభా వాన్ని అధిగమించవచ్చని ఆయ న స్పష్టం చేశారు. శు క్రవారం న ల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని కళావేదికలో ఎల్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన ముందస్తు చర్య లపై నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అవగాహన కార్యక్రమాని కి ఆయన ముఖ్య అతిథిగా హా జరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మను షులు, పశువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూ చించారు. వ్యవసాయం, నీటిపా రుదల, తాగునీరు, విద్యుత్ రం గాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా అధికారులు, సర్పంచులు, ప్రజాప్ర తిని ధులు గ్రామస్థాయిలో ప్రజలను చైతన్య పరచాలని కోరారు. మిర్యాలగూ డ నియోజకవర్గంలోని 198 గ్రా మపంచాయతీలు, 48 మున్సిప ల్ వార్డుల్లో ఎల్‌నినో ప్రభావంపై విస్తృత అవగాహన కల్పించాల న్నారు.

## ఆరు తడి పంటలే ముద్దు

నాగార్జునసాగర్ నుంచి నీటిని వి డుదల చేసే అవకాశం లేనందున రైతులు అప్రమత్తంగా ఉండాల ని, యాసంగిలో వరి సాగుకు దూ రంగా ఉండి జొన్నలు, పప్పుధా న్యాలు వంటి ఆరుతడి పంటల కు ప్రాధాన్యత ఇవ్వాలని ఎ మ్మె ల్యే సూచించారు. గ్రామాలు, ము న్సిపాలిటీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ఏర్పా ట్లు చేయాలని, పశు గ్రాసం కొరత రాకుండా రైతులు తమ వద్ద ఉ న్న పశుగ్రాసాన్ని భద్రపరుచుకో వాలని కోరారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద వర్షపు నీటి సంరక్ష ణ పనులు చేపట్టాలని, ఇంకుడు గుంతలు, ఊటకుంటలు నిర్మిం చాలని సూచించారు. బస్టాండ్లు, జనసమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. వచ్చే జనవరి నుంచి బీఎల్‌ఆర్ ఫౌండేషన్ ద్వా రా తన 12 నెలల జీతంతో ప్రజ లకు తాగునీటితో పాటు పెరు గన్నం అందిస్తానని ప్రకటించారు. సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోనే ఉం టూ ప్రజల సమస్యలను పరిష్క రించాలని కోరారు. దామరచర్ల పెద్ద చెరువును మూసి నీటితో నిం పేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## నీరు, విద్యుత్ పొదుపే ప్రధాన

శాసనమండలి సభ్యుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కోవాలంటే నీరు, విద్యుత్‌ను పొదుపుగా వి నియోగించుకోవడం అత్యంత అ వసరమన్నారు. యాసంగిలో వరి సాగు చేయకుండా పంటల మా ర్పిడిని పాటించాలని, జొన్నలు, పెసర్లు, మినుములు వంటి పం టలు సాగు చేయాలని సూచిం చారు. వీబీజీ రామ్‌జీ పథకం కిం ద ఫీడర్ ఛానళ్లు, నీటి నిల్వ ని ర్మాణాలు చేపట్టాలని, ఈ అంశా లపై సర్పంచులు గ్రామాల్లో విస్తృ తంగా అవగాహన కల్పించాలని కోరారు.

## గ్రామస్థాయిలోనే పక్కా కార్యాచ రణ

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మా ట్లాడుతూ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పటి ష్టమైన ప్రణాళికలు రూపొందిం చాలని అధికారులను ఆదేశించా రు. గ్రామాల్లో ఉన్న నీటి వనరు లను సర్పంచులు, గ్రామ కార్య దర్శులు ఆడిట్ చేయాలని, అం దుబాటులో ఉ న్న నీటి నిల్వలు ఎన్ని రోజులకు సరిపోతాయో అంచనా వేయాలన్నారు. నీటి లీ కేజీలను అరికట్టి, ప్రతి నీటి బొ ట్టును సమర్థవంతంగా వినియో గించుకోవాలని సూచించారు. వీబీజీ రామ్‌జీ కింద ఇంకా ప్రారం భం కాని పనులన్నింటినీ వెంటనే ప్రారంభించాలని, నీటి నిల్వ ని ర్మాణాలు, ఎక్కువ మంది కూలీ లకు ఉపాధి కల్పించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశిం చారు. రైతు వేదికల్లో ప్రతి మంగ ళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని, శుక్రవారం జరిగే రైతుల అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పం టలనే సాగు చేయాలని, తక్కువ వ్యవధిలో చేతికొచ్చే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. రైతులకు మార్కెటింగ్ సౌ కర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇం టి పైకప్పుపై పడే ప్రతి వర్షపు నీ టిని ఇంకుడు గుంతలు, సోక్‌పి ట్లు, వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణా ల ద్వారా భూమిలోకి మళ్లించా లని, విద్యుత్‌ను కూడా పొదుపు గా వినియోగించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం, దాని పర్యవ సానాలపై అన్ని మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వ హించాలని అధికారులకు సూ చించారు.

## ప్రత్యామ్నాయాలపై అవగాహన

స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదన పు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ఎల్ నినో ప్రభావం, దాని వల్ల ఎదు రయ్యే పరిస్థితులు, చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలను వివ రించారు. వ్యవసాయం, భూగర్భ జలాలు, ఉ ద్యానవనం, తాగునీ రు, గ్రామీణాభివృద్ధి తదితర శా ఖల అధికారులు తమ శాఖల ఆ ధ్వర్యంలో చేపట్టనున్న ముంద స్తు చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాల గూడ ఆర్డీవో రమణారెడ్డి, ము న్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష, వి విధ శాఖల జిల్లా అధికారులు, ప్ర జాప్రతినిధులు తదితరులు పా ల్గొన్నారు.

# జర్నలిస్టుల స్థలాన్ని సర్కార్ లాక్కోవడం అన్యాయం

**సంఘం అధ్యక్షులు అల్లం నా రాయణ, ప్రధాన కార్యదర్శి ఆ స్కాని మారుతి సాగర్**



**ప్రజా దీవెన, హైదరాబాద్:** హైదరాబాద్ లోగతంలో జర్నలి స్టులకు ఇళ్ల స్థలాల కోసం కేటా యించిన స్థలాన్ని పోలీసులను, రెవెన్యూ అధికారులను పంపి సీజ్ చేయించడం ఈ ప్రభుత్వా నికే చెల్లిందని తెలంగాణ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది జె ఎన్ జె హౌసింగ్ సొసైటీ స భ్యులకోసం గతంలో నిజాంపేట లో 332 సర్వే నంబర్ లో కే టాయించిన 32 ఎకరాల స్థలం లో పోలీసుల పహారా మధ్య స్థ లాన్ని స్వాధీన పరుచుకొని రెవె న్యూ అధికారులచేత ఏకంగా సీ లు వేయించడం ఏంటని ఆ సం ఘం అధ్యక్షులు అల్లం నారాయ ణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు ప్రభుత్వాన్ని నిలదీశారు. 18 ఏళ్ల క్రితం కోట్లా ది రూపాయలు చెల్లించిన సొసై టీ సభ్యులకు ఇప్పుడు ప్రభు త్వం ఏం సమాధానం చెబుతార ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తు న్నా జర్నలిస్టులకు ఇప్పటికీ ఇళ్ల స్థలాలు దక్కలేదని , పైగా గతం లో అప్పటి ముఖ్యమంత్రి రాజశే ఖర్ రెడ్డి జేఎన్ జె సొసైటీకి ఇచ్చిన నిజాంపేట స్థలాన్ని కూ డా గురువారం రోజు రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకో వడం జర్నలిస్టులను మోసం చేయడమే అన్నారు. నెల రోజుల ముందు రెవెన్యూ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దీపావళికి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పడం,ఈ రోజు సి.ఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో డిసెంబర్ 9న ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ ప్రకటన చేయడం చూస్తుంటే పరస్పర విరుద్ధ ప్రకటనలతో జర్నలిస్టులను వంచిస్తున్నారని అన్నారు. ఇప్పటికే పలు మార్లు జర్నలిస్టులకు హామీ ఇచ్చిన సి.ఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ ఆ మాటను నిలబెట్టుకోక పోగా ఉన్న స్థలాన్ని లాక్కోవడం చూస్తుంటే ఈ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన పరిస్థితి ఉందన్నారు.వందల కోట్ల విలువ చేసే స్థలాన్ని సీజ్ చేసి ముందుగా తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిట్ చాట్ లో ప్రకటనలు చేయడం కాకుండా ఒక స్పష్టమైన విధాన ప్రకటన డాక్యుమెంట్ రూపంలో చేయాలని వారు డిమాండ్ చేశారు.అప్పుడే జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో నమ్ముతారని వారు స్పష్టం చేశారు.

# రాకేష్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

**పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకో వాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత**

**మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్**



**ప్రజా దీవెన, తుంగతుర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో తీ వ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రాబోయే నల్లగొండ--ఖమ్మం--వ రంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎ న్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రే ణులంతా సమష్టిగా కృషి చేయా లని మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కా ర్యాలయంలో నిర్వహించిన పట్ట భద్రుల ఓటరు నమోదు సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అ తిథిగా హాజరై మాట్లాడారు. మూడు జిల్లాల ఎమ్మెల్సీ పరిధి లో సుమారు 34 నియోజకవర్గా లు ఉన్న నేపథ్యంలో ఓటు హ క్కు కలిగిన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చే యించే బాధ్యత పార్టీ నాయకు లు, కార్యకర్తలపై ఉందన్నారు.

ప్రతి గ్రామంలో పట్టభద్రుల ఇళ్ల కు స్వయంగా వెళ్లి ఓటరు నమో దు ప్రక్రియను పూర్తి చేయించా ల ని, ఈ విషయంలో ఏమాత్రం ని ర్లక్ష్యం వహించవద్దని సూచించా రు. ఓటరు నమోదు విధానంపై నాయకులకు సమగ్రంగా వివరిం చారు.

## కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు

రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్ అందించడంలో, నిరు ద్యోగులకు ఉద్యోగ అవకా శాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గాదరి కిషోర్ వి మర్శించారు. చేసిన పనులకు బి ల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్ట ర్లు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, నిధుల కోసం సొంత పా ర్టీ ఎమ్మెల్యేలే ఆమరణ దీక్షకు సి ద్ధమవుతామని ప్రకటించడం ప్ర భుత్వ పరిస్థితికి అద్దం పడుతోం దని ఎద్దేవా చేశారు.ప్రభుత్వ వై ఫల్యాలు, పాలకుల వ్యవహారశై లిని ప్రజలు నిశితంగా గమనిస్తు న్నారని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి గె లుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయా లని పిలుపునిచ్చారు.


## ప్రమాద బాధితుడికి పరామర్శ

సమావేశం అనంతరం బీఆర్ఎస్ అధికార ప్రతినిధి తునికి సాయి ల్ కుమారుడు తునికి నాగరాజు ప్రమాదానికి గురైన విషయం తె లుసుకున్న డా. గాదరి కిషోర్ కు మార్ ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంక టేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సంకేపల్లి రఘునందన్ రెడ్డి, ఎస్. ఏ. రజాక్, మున్నా మల్లయ్య యాదవ్, మాజీ ప్రజాప్రతినిధు లు, గ్రామాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాద గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదును ఉద్యమంలా చేపట్టాలి

**నల్లగొండ:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓట రుగా నమోదు చేయించే బాధ్య తను న్యాయవాదులు తీసుకో వాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపుని చ్చారు. న్యాయవాదులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల తో పాటు పరిధిలోని ప్రతి పట్టభ ద్రుడికి ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని కోరారు. శుక్రవా రం నల్లగొండ జిల్లా కోర్టు ఆవరణ లోని బార్ అసోసియేషన్ కార్యా లయంలో నిర్వహించిన పట్టభ ద్రుల ఓటరు నమోదు కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లా డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉ ద్యమంలో న్యాయవా దుల పాత్ర చరిత్రలో చిరస్థాయి గా నిలిచిపోతుందని కొనియా డారు. ఉద్యమానికి అవసరమైన న్యాయ సలహాలు అందిస్తూ పో రాటాన్ని ముందుకు నడిపించా రని, కేసులు ఎదుర్కొన్న అనేక మంది ఉ ద్యమకారులకు ఉచి తంగా న్యాయ సహాయం అందిం చి అండగా నిలిచారని గుర్తుచే శారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానా ల వల్ల తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని విమర్శించారు. సమాజంపై అవగాహన కలిగిన మేధావులుగా న్యాయవాదులు ప్రజలకు వాస్తవ పరిస్థితులను వి వరించాల్సిన అవసరం ఉంద న్నారు.గతంలో ఎమ్మెల్సీ అభ్య ర్థిగా పోటీ చేసిన ఏనుగుల రాకే ష్ రెడ్డి ఓటమి చెందినప్పటికీ నిరుద్యోగులు, యువత సమస్య లపై నిరంతరం పోరాటం చేస్తూ వారికి అందుబాటులో ఉంటు న్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరో సారి బరిలో నిలుస్తున్న నేపథ్యం లో ఆయన విజయానికి న్యాయ వాదులు సహకరించాలని కోరా రు. ముందుగా అర్హులైన పట్టభ ద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించే కార్యక్రమాన్ని విస్తృతం గా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల సమస్యల పరి ష్కారానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, వారికి అండగా నిలుస్తానని కంచర్ల భూపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ము న్సిపల్ మాజీ చైర్మన్ మందడి సై దిరెడ్డి, బార్ అసోసియేషన్ అ ధ్యక్షుడు ఏ. సతీష్ కుమార్, కా ర్యదర్శి అశోక్, సీనియర్ న్యా యవాదులు గుండె వెంకటేశ్వర్లు, మునగాల నారాయణరావు, జి. జవహర్, సిరిగిరి వెంకట్ రెడ్డి, లోడంగి గోవర్ధన్, కంచనపల్లి ర వీందర్ రావు, యడవెల్లి సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, మా జీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రె డ్డి, న్యాయవాదులు యాదగిరి, ప్రవీణ్ కుమార్, ఏ. వెంకట్ రెడ్డి, మంద నాగేష్ తదితరులు పాల్గొ న్నారు.

# ముగ్గురు రిటైర్డ్ పోలీస్ అధికారులను అభినందించిన ఎస్పీ శరత్‌చంద్ర




**ప్రజా దీవెన నల్లగొండ క్రైమ్:** నల్గొండ జిల్లా పోలీస్ కార్యాల యంలో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన చింతల రమేష్ (ఎస్ఐ, మిర్యాలగూడ II టౌన్ పోలీస్ స్టేషన్), శంకర్ రాజు (ఏఎస్ఐ, నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్), వై. రామలిం గయ్య (హెడ్ కానిస్టేబుల్, కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్) లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేయడం అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేయాల్సిన బాధ్యత అని అన్నారు. సుదీర్ఘకాలం పాటు వివిధ ప్రాంతాల్లో, వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు పోలీస్ సేవలు అందించిన వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ క్రమశిక్షణ, అంకితభావం, బాధ్యతాయుతమైన సేవలతో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో మరో కొత్త అధ్యాయానికి ప్రారంభమని ఎస్పీ గారు అన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ అనంతరం కూడా పోలీస్ శాఖతో ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తూ, తమ అనుభవాలను అవసరమైన సందర్భాల్లో ఇతరులకు పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ శివ ప్రసాద్, ఆర్. ఐ సంతోష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు సైదులు, ఉపాధ్యక్షులు సీఐ కరుణాకర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విజేతలకు బహుమతుల ప్రధానం

**ప్రజా దీవెన నల్లగొండ టౌన్:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాల య స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన అంతర్ కళాశాల ఫుట్బా ల్ పోటీలు విజయవంతంగా శుక్రవారం బాలుర విభాగంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మొదటి బహుమతి మొదటిది గోపాలకృష్ణ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మరియు ద్వితీయ బహుమతి డాక్టర్ ఎంఎంఆర్సి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలు గెలుచుకున్నాయి. గెలిచిన



విద్యార్థులకు బహుమతులను యూనివర్సిటీ సంబంధించిన స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ మద్దిలేటి పసుపుల, ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వై ప్రశాంతి, ప్రొఫెసర్ బి సరిత, ప్రొఫెసర్ శ్రీలక్ష్మి మరియు ప్రత్యేక అతిథి ఆస్ట్రియా ఫుట్బాల్ కోచ్ జరాల్డ్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ సెలక్షన్ కమిటీ మెంబర్ దాసు ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ వై శ్రీనివాస్ రెడ్డి మరియు డాక్టర్ ఆర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న సంచలన ఆరోపణలు

**కోటి ఎకరాల భూములు 995 మంది దొరలచేతుల్లోనే.. 58 వేల కోట్ల బీసీనిధులేవి**

**2028లో తెలంగాణలో బీసీ రా జ్యం స్థాపనే లక్ష్యం**

**భూముల పంపిణీ, రిజర్వేష న్లు, బీసీ నిధులపై తీవ్ర వ్యాఖ్య లు**





**ప్రజా దీవెన, నాగార్జున సాగర్:** తెలంగాణలో బీసీల రాజ్యాధికా రమే లక్ష్యంగా గోల్కొండ కోట నుంచి ప్రారంభమైన బీసీ రాజ్యా ధికార యాత్ర రాజకీయంగా చ రిత్రనీయాంశంగా మారుతోంది. తె లంగాణ రాజ్యాధికార పార్టీ (టీ ఆర్పీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీ న్మార్ మల్లన్న ఈ యాత్రలో భా గంగా రాష్ట్రంలోని భూ వివాదా లు, బీసీలకు దక్కాల్సిన రాజకీ య ప్రాధాన్యత, రిజర్వేషన్లు, సంక్షేమ నిధుల ఖర్చుపై సంచ ల న ఆరోపణలు చేశారు. రెడ్లు, వె లమల ఆధీనంలో కోటి ఎకరాల భూములు ఉన్నాయని, 58 వేల కోట్ల బీసీ నిధుల లెక్కలు తేల్చా లని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

### 995 మంది దొరల వద్ద కోటి ఎకరాల భూములా

తెలంగాణలో జాగీర్దారీ వ్యవస్థ ర ద్దయినప్పటికీ భూముల విష యంలో సామాజిక న్యాయం జ రగలేదని మల్లన్న ఆరోపించారు. 1949 ఆగస్టు 15న నిజాం జారీ చేసిన 1358 ఫర్మానా ద్వారా జా గీర్దారీ వ్యవస్థ రద్దయిందని గు ర్తుచేశారు. ఎన్సీఈఆర్టీ 8వ త రగతి సామాజిక శాస్త్ర పుస్తకంలో ని వివరాలను ప్రస్తావిస్తూ, జాగీ ర్దారీ వ్యవస్థ రద్దు చారిత్రక ఆధా రాలను ఆయన వివరించారు.

అయినప్పటికీ 995 మంది రెడ్లు, వెలమలు దొంగ పత్రాలతో భూ ములను తమ ఆధీనంలో ఉం చుకున్నారని, వారి వద్ద కోటి ఎక రాల భూములు ఉన్నాయని ఆ రోపించారు. గత 74 ఏళ్లుగా రెవె న్యూ రికార్డుల వ్యవహారంలో బీ సీలకు న్యాయం జరగలేదని వి మర్శించారు. 1963లో కరీం నగ ర్‌కు చెందిన భూస్వాములు దా ఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు భూములపై స్పష్టమైన తీర్పు ఇ చ్చిందని పేర్కొన్నారు.

### మియాపూర్‌లో 550 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు

మియాపూర్ పరిధిలో 550 ఎక రాల ప్రభుత్వ భూమికి సంబం ధించి కేసీఆర్ కుటుంబం హక్కు లు పొందేందుకు ప్రయత్నిం చిం దని మల్లన్న ఆరోపించారు. తా జాగా సుప్రీంకోర్టు తీర్పు జాగీర్దారీ వ్యవస్థ రద్దు, భూముల ప్రభుత్వ యాజమాన్యానికి సంబంధించిన అంశాలను స్పష్టం చేసిందని పే ర్కొన్నారు. తమ పార్టీ అధికారం లోకి వస్తే అక్రమంగా ఉన్నట్లు తా ము ఆరోపిస్తున్న భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పం పిణీ చేస్తామని ప్రకటించారు.

### నాగార్జునసాగర్‌లో బీసీలకు రాజకీయ ప్రాధాన్యతేది

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఓ టర్ల గణాంకాలను ప్రస్తావించిన మల్లన్న, మొత్తం 2,33,514 ఓట్ల లో బీసీల ఓట్లు 1,48,000 ఉ ండ గా, రెడ్ల ఓట్లు 15,000 మాత్రమే నని పేర్కొన్నారు. అధిక సంఖ్య లో ఉన్న బీసీలకు తగిన రాజకీ య ప్రాతినిధ్యం దక్కడం లేదని విమర్శించారు.సీనియర్ రాజకీ య నాయకుడు జానారెడ్డి రాజ కీయ ప్రస్థానంతో పాటు వివిధ పార్టీల్లో నాయకుల పార్టీ మార్పు లపైనా విమర్శలు గుప్పించారు.

### బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలకు ప్రశ్నలు

బీసీ రిజర్వేషన్ల అమలులో గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను మల్లన్న ప్ర శ్నించారు. 1986లో ఎన్టీఆర్ ప్ర భుత్వం తీసుకొచ్చిన జీవో నం బర్ 166ను ప్రస్తావిస్తూ, ఆ జీవో రద్దు కావడానికి జానారెడ్డి కార ణమయ్యారని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వ చ్చిన ఆరు నెలల్లో బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా 42 శాతం రి జర్వేషన్లు కల్పిస్తామని మేని ఫె స్టోలో హామీ ఇచ్చి అమలు చే యలేదని విమర్శించారు. కేసీఆ ర్ హయాంలో బీసీ రిజర్వేషన్లు 33 శాతం నుంచి 23 శాతానికి, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 19 శా తానికి తగ్గాయని ఆరోపించారు.

### కులగణన లెక్కల్లో 20 లక్షల మంది బీసీలు ఏమయ్యారు?

రాష్ట్రంలో నిర్వహించిన కులగ ణన గణాంకాలపైనా మల్లన్న అ నుమానాలు వ్యక్తం చేశారు. కేసీ ఆర్ హయాంలో బీసీల జనాభా రెండు కోట్లుగా పేర్కొంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వ గణాంకాల్లో 1.80 కోట్లకు తగ్గిందని ఆరోపించారు. దాదాపు 20 లక్షల మంది బీసీల జనాభా లెక్కల్లో ఎలా తగ్గిందో ప్ర భుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో రెడ్ల జనాభా గణాంకాల్లో పెరుగుదల ఎలా నమోదైందని ప్రశ్నించారు.

### మద్యం అమ్మకాలపై ప్రభు త్వా నికి చురకలు

రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయా లు సమయానికి తెరుచుకోక పో యినా వైన్‌షాపులు మాత్రం ఉద యం 10 గంటలకే తెరుచుకుం టున్నాయని మల్లన్న ఎద్దేవా చే శారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మ ద్యం దుకాణాలకు దేవతలు, బీ సీ మహిళల పేర్లు పెట్టడాన్ని త ప్పుబట్టారు. మద్యపాన నియం త్రణ చేపట్టాల్సిన ఎక్సైజ్ శాఖ మద్యం అమ్మకాల లక్ష్యాలను నిర్దేశించడం ఏమిటని ప్రశ్నించా రు. పేదల కష్టార్జితాన్ని మద్యం రూపంలో ఖర్చు చేయిస్తూ పాల కులు లబ్ధి పొందుతున్నారని ఆ రోపించారు.

### రూ.58 వేల కోట్ల బీసీ నిధులపై లెక్కలు చెప్పాలి

బీసీల సంక్షేమం కోసం ఏటా రూ .20 వేల కోట్ల చొప్పున మూడేళ్ల లో రూ.60 వేల కోట్లు ఖర్చు చే స్తామని ప్రభుత్వం ప్రకటించిం ద ని మల్లన్న గుర్తుచేశారు. అసెంబ్లీ లో ప్రశ్న నంబర్ 4429 ద్వారాఈ అంశాన్ని లేవనెత్తినట్లు తెలిపా రు. అయితే రూ.60 వేల కోట్లకు గాను కేవలం రూ.2,400 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తనకు అందిన వివరాలు చెబుతున్నా యని పేర్కొన్నారు. మిగిలిన రూ .58 వేల కోట్ల నిధులు ఎక్కడికి వెళ్లాయో ప్రభుత్వం ప్రజలకు స్ప ష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### 2028లో బీసీ రాజ్యం ఏర్పాటు చేస్తాం

బీసీ రాజ్యాధికార యాత్రలో భా గంగా 1,000 కిలోమీటర్ల పాద యాత్ర చేపడుతున్నామని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా యాత్రను ఆపే ప్రసక్తే లేదని తీన్మార్ మల్ల న్న స్పష్టం చేశారు. 2028 ఎన్నిక ల్లో తెలంగాణలో బీసీల ప్రభు త్వం ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని ప్రకటించారు.రాష్ట్ర జ నాభాలో 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా, సామాజికంగా త మ హక్కులను సాధించుకోవాల ని పిలుపునిచ్చారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుపై ఓటు వేసి తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.మొత్తంగా భూముల హక్కులు, బీసీ రిజర్వే షన్లు, సంక్షేమ నిధుల వినియో గం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను కేంద్రంగా చేసుకుని తీన్మార్ మల్లన్న సాగిస్తున్న యా త్ర తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపుతోంది. ఆయన చేసిన ఆరోపణలపై సంబంధిత ప్రభుత్వాలు, రాజకీయ నాయ కుల వివరణలు వెలువడాల్సి ఉంది.

## బ్రహ్మణ వెల్లంల కాలువ పనులు వేగవంతం చేయాలి

**రైతులకు సాగునీరు అందించ డమే లక్ష్యం**

**అధికారులకు శాసన మండలి చైర్మన్ గుత్తా కీలక ఆదేశం**



**ప్రజా దీవెన, చిట్యాల:** బ్రహ్మణ వెల్లంల ఉ దయ సముద్రం ప్రాజెక్టు కాలువ పనులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం చేయవద్దని, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. శుక్రవారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని తన నివాసంలో సంబంధిత నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈ, ఎస్ఈ, ఈఈ, డీఈ తదితర అధికారులను కాలువ పనుల ప్రస్తుత స్థితిగతులు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని స్పష్టం చేశారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రధాన ప్రాధాన్యతగా బ్రహ్మణ వెల్లంల ఉదయ సముద్రం కాలువ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

## హాలియా పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ






**ప్రజా దీవెన హాలియా:** హాలియా పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లోని విధులు, రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పోలీస్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు అందుతున్న సేవలు, సిబ్బంది స్పందిస్తున్న తీరు, స్టేషన్ నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షిస్తూ ప్రతి కేసులో నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి, నాణ్యమైన ఆధారాలతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కేసుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని, అనుమానిత వ్యక్తుల కదలికలను గమనిస్తూ నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఓపికగా విని చట్టపరిధిలో పరిష్కరించాలని తెలిపారు. గ్రామాల్లో తరచూ పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయడంతో పాటు వాహనాల తనిఖీలు నిర్వహించి దొంగతనాలు, ఇతర నేరాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఇంచార్జ్ డిఎస్పీ రవి, హాలియా సీఐ రాఘవరావు,ఎస్.ఐ సాయి ప్రశాంత్ మరియు సిబ్బంది ఉన్నారు.

## రైస్ మిల్లులు, బియ్యం దుకాణాలపై అధికారుల కొరడా

**తూనికలు, కొలతల్లో అక్రమాలపై లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీ లు**

**మిర్యాలగూడలో ఐదు రైస్ మి ల్లులు, మూడు బియ్యం దుకా ణాలపై 8 కేసులు నమోదు**

**వినియోగదారులు అప్రమత్తం గా ఉండాలి**

**నికర బరువును తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలి**



**ప్రజా దీవెన, మిర్యాలగూడ టౌ న్:** బియ్యం కొనుగోలులో వినియోగదారులకు తూకంలో మోసం జరిగితే సహించేది లేదని లీగల్ మెట్రాలజీ శాఖ స్పష్టం చేసింది. మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లులు, బియ్యం విక్రయ దుకాణాలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలకు దిగారు.అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ నల్గొండ పర్యవేక్షణలో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఐదు రైస్ మిల్లులు, మూడు రిటైల్ బియ్యం విక్రయ దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనల ఉల్లంఘనలు గుర్తించడంతో మొత్తం 8 కేసులు నమోదు చేశారు. వీటిలో రైస్ మిల్లులపై ఐదు, బియ్యం దుకాణాలపై మూడు కేసులు ఉన్నాయి.

### బస్తా బరువులో మోసపోవద్దు!

ఈ సందర్భంగా అధికారులు వినియోగదారులకు కీలక సూచనలు చేశారు. బియ్యం కొనుగోలు చేసేటప్పుడు బస్తాపై ముద్రించిన నికర బరువు (ణవఎశ్రీఖతీవన చీవీ ఔవఅస్త్రవ్ట్రీ)ను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. బస్తాతో కలిపి ఉన్న మొత్తం బరువును చూసి మోసపోకుండా, ఖాళీ బస్తా బరువును (ఖ్రతీవ ఔవఅస్త్రవ్ట్రీ) మినహాయించి బియ్యం నికర బరువును నిర్ధారించుకోవాలని తెలిపారు. తూకంలో తేడాలు కనిపించినా, ప్రకటించిన బరువు కంటే తక్కువగా ఉన్నా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.



### వ్యాపారులకు అధికారుల హెచ్చరిక

తూనికలు, కొలతల చట్టం మరియు ప్యాకేజ్డ్ కమోడిటీస్ నిబంధనలను ప్రతి వ్యాపారి తప్పనిసరిగా పాటించాలని అధికారులు హెచ్చరించారు. వినియోగదారులను మోసం చేసే విధంగా వ్యవహరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## కబడ్డీ క్రీడలను సాధనకు అవకాశం పట్ల కృతజ్ఞతలు

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాల యంలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియంలో 12వ బెటా లియన్ కానిస్టేబుల్ కబడ్డీ క్రీడా కారులకు ఇండోర్ స్టేడియంలో సాధన చేసుకోవడానికి అవకాశం కల్పించినందుకు మహాత్మా గాం ధీ విశ్వవిద్యాలయం ఉపకులప తి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సే న్ కి మరియు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజి రెడ్డికి అలాగే స్పోర్ట్స్ బోర్డ్ సెక్ర టరీ డాక్టర్ మద్దిలేటికి బెటాలి యన్ అసిస్టెంట్ కమాండర్ వెంకన్న మరి యు ఆర్ ఐ సయ్యద్ రఫీలు మరియు కబడ్డీ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## 260 పరుగుల లక్ష్యం ముందు భారత్ తడబాటు..

# న్యూజిలాండ్ ఘన విజయం

**భారత్‌పై న్యూజిలాండ్‌కు 87 పరుగుల విజయం**

**కివీస్ స్కోరు 259/7.. భారత్ 172/9**

**లక్ష్య ఛేదనలో తడబడ్డ భారత బ్యాటర్లు**

**ఫిలిప్స్ 49 బంతుల్లో 107 పరుగులు**

**ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 3-1**



న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో టీ20లో భారత జట్టుకు ఘోర పరాజయం ఎదురైంది. గ్లెన్ ఫిలిప్స్ (107; 49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్సర్లు), మైకేల్ బ్రేస్‌వెల్ (65; 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసక ఇన్నింగ్స్‌లతో చెలరేగడంతో తొలుత న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 259 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు తడబడటంతో 20 ఓవర్లలో 9 వికెట్లకు 172 పరుగులకే పరిమితమైంది. దీంతో కివీస్ 87 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 3-1కి తగ్గింది.

టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అయితే న్యూజిలాండ్ బ్యాటర్లు ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. ఫిన్ అలెన్ (31; 17 బంతుల్లో) వేగంగా పరుగులు రాబట్టగా, డారిల్ మిచెల్ 9 బంతుల్లోనే 24 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఫిలిప్స్ భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ముఖ్యంగా నితీశ్ కుమార్ రెడ్డి వేసిన 16వ ఓవర్‌లో ఫిలిప్స్ వరుసగా నాలుగు సిక్సర్లు బాదాడు. నోబాల్‌తో కలిపి ఆ ఓవర్‌లో 32 పరుగులు వచ్చాయి. బ్రేస్‌వెల్ కూడా ధాటిగా ఆడటంతో ఐదో వికెట్‌కు వీరిద్దరూ కేవలం 40 బంతుల్లోనే 115 పరుగులు జోడించారు. ఫిలిప్స్ సెంచరీ పూర్తి చేసుకోగా.. బ్రేస్‌వెల్ అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ 48 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు.

260 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. సంజూ శాంసన్ రెండు బంతులకే, ఇషాన్ కిషన్ మూడు బంతులకే పెవిలియన్ చేరారు. అభిషేక్ శర్మ (27), శ్రేయస్ అయ్యర్ (22) కొద్దిసేపు పోరాడినా భారీ భాగస్వామ్యం నెలకొల్పలేకపోయారు. నితీశ్ రెడ్డి 10 బంతుల్లో 21 పరుగులు చేసి దూకుడు చూపించాడు. అయితే వరుస విరామాల్లో వికెట్లు పడటంతో భారత్ 89 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో తిలక్ వర్మ (35; 35 బంతుల్లో), నమన్ ధీర్ (28; 13 బంతుల్లో) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 32 పరుగులు జోడించారు. నమన్ ధీర్ ఔటైన తర్వాత భారత పోరాటం మరింత బలహీనపడింది. తిలక్ వర్మ కూడా 19వ ఓవర్‌లో వెనుదిరగడంతో భారత్ ఓటమి ఖాయమైంది. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ నాలుగు వికెట్లు తీసి భారత పతనాన్ని శాసించాడు. మ్యాట్ ఫిషర్, మిచెల్ శాంట్నర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. నిజానికి న్యూజిలాండ్ ఫీల్డర్లు పలు క్యాచ్‌లను జార విడిచారు. లేదంటే భారత్ ఇంకాస్త ముందే ఓటమిని చవిచూసేది. అద్భుత సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన ఫిలిప్స్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.



## అండర్-19 ఆసియా కప్‌కు భారత జట్టు ప్రకటన

### ఒకే గ్రూప్‌లో భారత్, పాక్..
### టీమ్‌లోకి సెహ్వాగ్, ద్రవిడ్ కుమారులు

నవంబర్ 5న ఒమన్‌లోని మస్కట్‌లో ప్రారంభం కానున్న ఏసీసీ పురుషుల అండర్-19 ఆసియా కప్ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ జూనియర్ క్రికెట్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. ఈ మెగా టోర్నీలో భారత యువ జట్టుకు లక్ష్య రాయ్‌చందానీ కెప్టెన్‌గా, యశ్‌బర్ధన్ సింగ్ చౌహాన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. కొత్తగా నియమితులైన పర్వీందర్ అవానా నేతృత్వంలోని కమిటీ ఈ జట్టును ఎంపిక చేసింది. ఈసారి ప్రకటించిన జట్టులో భారత క్రికెట్ దిగ్గజాల కుమారులు ఉండటం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. భారత మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్, మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ కుమారుడు అన్వయ్ ద్రవిడ్‌లకు జట్టులో చోటు దక్కింది. వికెట్ కీపర్‌గా అన్వయ్ ద్రవిడ్‌తో పాటు రజత్ బఘేల్ కూడా ఎంపికయ్యాడు. ఇటీవల ముగిసిన వినూ మన్కడ్ ట్రోఫీలో అన్వయ్, ఆర్యవీర్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. కర్ణాటక తరఫున ఆడిన అన్వయ్ ద్రవిడ్ కేవలం ఐదు ఇన్నింగ్స్‌లలోనే రెండు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీతో సహా 358 పరుగులు సాధించి అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. మరోవైపు, ఢిల్లీ తరఫున ఆర్యవీర్ సెహ్వాగ్.. చండీగఢ్‌పై 143 బంతుల్లోనే 173 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. బౌలర్ ఇషాన్ సూద్ కూడా 8 మ్యాచ్‌ల్లో 13 వికెట్లు పడగొట్టి జట్టులో స్థానం సంపాదించాడు. ఈ టోర్నమెంట్‌లో భారత్ గ్రూప్-ఏలో ఉంది. ఇదే గ్రూప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్, నేపాల్, యూఏఈ జట్లు ఉన్నాయి. గ్రూప్-బిలో బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్, మలేసియా పోటీపడనున్నాయి. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2 జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. సెమీస్ మ్యాచ్‌లు నవంబర్ 12న, ఫైనల్ నవంబర్ 14న జరుగుతుంది. భారత జట్టు నవంబర్ 6న నేపాల్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో నవంబర్ 8న, యూఏఈతో నవంబర్ 10న గ్రూప్ దశ మ్యాచ్‌లలో తలపడనుంది. అండర్-19 ఆసియా కప్ చరిత్రలో 8 సార్లు టైటిల్ గెలిచి భారత్ అత్యంత విజయవంతమైన జట్టుగా కొనసాగుతోంది. అయితే, గత ఎడిషన్ ఫైనల్‌లో పాకిస్థాన్ చేతిలో 191 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలై రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఈసారి ఆ ఓటమికి బదులు తీర్చుకోవాలని యువ భారత్ పట్టుదలగా ఉంది. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే (3-0), టెస్ట్ (2-0) సిరీస్‌లను క్లీన్‌స్వీప్ చేయడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది. భారత అండర్-19 జట్టు: లక్ష్య రాయ్‌చందానీ (కెప్టెన్), యశ్‌బర్ధన్ సింగ్ చౌహాన్ (వైస్ కెప్టెన్), ఆర్యవీర్ సెహ్వాగ్, వి.కె. వినీత్, కుశాగ్ర ఓఝా, అర్జున్ రాజ్‌పుత్, మనల్ చౌహాన్, అన్వయ్ ద్రవిడ్ (వికెట్ కీపర్), రజత్ బఘేల్ (వికెట్ కీపర్), వి. యశ్‌వీర్, ఆర్యన్ సవ్సానీ, మోహిత్ ఉల్వా, కావ్య పటేల్, షావిన్ వినోద్, ఇషాన్ సూద్.


## అమ్మ చెప్పిన నెంబర్.. రోహిత్ శర్మ 'జెర్సీ నెంబర్ 45' వెనుక కథ ఇదే!

టీమిండియా 'హిట్ మ్యాన్' రోహిత్ శర్మ తన ఐకానిక్ జెర్సీ నెంబర్ 45 వెనుక ఉన్న ఆసక్తికరమైన కథను అభిమానులతో పంచుకున్నాడు. తాను హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'ఫ్యామిలీ ఫుల్ హౌస్ విత్ రోహిత్ శర్మ' అనే గేమింగ్ రియాలిటీ షోలో ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ జెర్సీ నెంబర్‌ను ఎంచుకోవడం వెనుక తన తల్లి పాత్ర కీలకమని రోహిత్ తెలిపాడు. ఈ షోలో నటుడు రాహుల్ లోహోని.. "సర్, 45 నెంబర్ జెర్సీ చూడగానే హిట్ మ్యాన్ వచ్చాడని అందరికీ అర్థమవుతుంది. కానీ మీరు ఈ నెంబర్‌నే ఎందుకు ఎంచుకున్నారు?" అని ప్రశ్నించారు. దీనికి రోహిత్ బదులిస్తూ, తొలినాళ్లలో అండర్-19 ఆడుతున్నప్పుడు తనకు 19వ నెంబర్ జెర్సీ కేటాయించారని చెప్పాడు. ఆ నెంబర్ అంటే ఇష్టంతోనే ఆడానని, కానీ ఆ తర్వాత సీనియర్ జట్టులోకి వస్తే ఆ నెంబర్‌ను కొనసాగించలేవని ఒకరు చెప్పారని గుర్తుచేసుకున్నాడు. అప్పట్లో టీమిండియా కెప్టెన్‌గా ఉన్న రాహుల్ ద్రావిడ్ 19వ నెంబర్ జెర్సీతో ఆడేవారని, అందుకే ఆ నెంబర్‌ను వదులుకోవాల్సి వచ్చిందని వివరించాడు. "ఆ నెంబర్‌తో ఆడలేనని తెలియగానే, వెంటనే హోటల్‌కు వెళ్లి మా అమ్మకు ఫోన్ చేశాను. ఏ నెంబర్ తీసుకోవాలో చెప్పమని అడిగాను. అప్పుడు అమ్మ 'న్యూమరాలజీ ప్రకారం 9 వచ్చేలా చూసుకో, నీకు మంచిది' అని సలహా ఇచ్చింది" అని రోహిత్ తెలిపాడు. అయితే 9వ నెంబర్ అప్పటికే వేరొకరు తీసుకున్నారని, 27 (2+7=9) తీసుకోవడం ఇష్టం లేదని చెప్పాడు. "అదే సమయంలో 4, 5 అంకెలు పక్కపక్కన ఉంటే బాగుంటుందనిపించింది. ఈ విషయాన్ని అమ్మకు చెప్పి, 4ం5 కలిపితే 9 వస్తుంది కదా అని ఒప్పించాను. అలా '45' నెంబర్‌ను ఎంచుకున్నాను" అంటూ తన జెర్సీ వెనుక ఉన్న కథను రోహిత్ వివరించాడు. కాగా, 'ఫ్యామిలీ ఫుల్ హౌస్ విత్ రోహిత్ శర్మ' కార్యక్రమం సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్‌లో ప్రసారం అవుతుండగా, సోనీ లివ్ యాప్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.




## ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్‌గా రాబిన్ ఊతప్ప!

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ తమ కోచింగ్ సిబ్బందిలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. భారత మాజీ స్టార్ క్రికెటర్ రాబిన్ ఊతప్పను తమ కొత్త బ్యాటింగ్ కోచ్‌గా నియమించినట్లు ప్రకటించింది. ఇప్పటివరకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న కీరన్ పొలార్డ్‌కు హెడ్ కోచ్‌గా ప్రమోషన్ లభించడంతో, ఆ స్థానంలోకి ఊతప్పను తీసుకువచ్చింది. గత ఐపీఎల్ 2026 సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలు సాధించి తొమ్మిదో స్థానంలో నిలిచిన నేపథ్యంలో ముంబై యాజమాన్యం ఈ ప్రక్షాళన చర్యలు చేపట్టింది. కొన్ని రోజుల క్రితమే శ్రీలంక దిగ్గజం మహేల జయవర్ధనే స్థానంలో కీరన్ పొలార్డ్‌ను హెడ్ కోచ్‌గా నియమించిన ముంబై, ఇప్పుడు పూర్తిస్థాయిలో కొత్త బృందాన్ని సిద్ధం చేసింది. రాబిన్ ఊతప్ప నియామకాన్ని సోషల్ మీడియాలో ప్రకటిస్తూ.. "ఆటపై అద్భుతమైన అవగాహన, యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేసే స్పష్టత ఉన్న రాబిన్‌కు తిరిగి స్వాగతం" అని ముంబై ఇండియన్స్ పేర్కొంది. ఊతప్ప 2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్‌లో ముంబై తరఫున ఆడటం విశేషం. ఈ మార్పుల్లో భాగంగా బౌలింగ్ కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ పేసర్ మిచెల్ మెక్‌క్లెనగన్‌ను, ఫీల్డింగ్ కోచ్‌గా టి. దిలీప్‌ను, డెవలప్‌మెంట్ బౌలింగ్ కోచ్‌గా ధవళ్ కులకర్ణిని నియమించారు. దీంతో హెడ్ కోచ్ పొలార్డ్ నేతృత్వంలో కొత్త కోచింగ్ బృందం ఏర్పడింది. గురువారం నాడు బౌలింగ్ కోచ్‌లు లసిత్ మలింగ, పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్ కార్ల్ హోప్‌కిన్‌సన్‌లు జట్టును వీడుతున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించిన సంగతి తెలిసిందే. 2007లో టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడైన ఊతప్ప, తన ఐపీఎల్ కెరీర్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ వంటి జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2014లో 660 పరుగులతో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. ఇక కొత్త బౌలింగ్ కోచ్ మెక్‌క్లెనగన్ 2015-2020 మధ్య ముంబై తరఫున ఆడి నాలుగుసార్లు టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ భారత జట్టుతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2024, 2026 టీ20 ప్రపంచకప్‌లు గెలిచిన భారత జట్టు కోచింగ్ బృందంలో ఆయన సభ్యుడిగా ఉన్నారు. మొత్తంమీద గత సీజన్‌లోని వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుని, పాత ఆటగాళ్ల అనుభవాన్ని జోడించి, రాబోయే సీజన్‌లో బలంగా పుంజుకోవాలని ముంబై ఇండియన్స్ లక్ష్యంగా పెట్టుకుంది.





## టీ20 చరిత్రలో సరికొత్త రికార్డ్..

### 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రషీద్ ఖాన్

అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అఫ్ఘనిస్థాన్ స్టార్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. పురుషుల టీ20ల్లో 200 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. గురువారం షార్జా వేదికగా జింబాబ్వేతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో రషీద్ ఈ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అఫ్ఘనిస్థాన్ 222 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం భారీ లక్ష్య ఛేదన ప్రారంభించిన జింబాబ్వే 202 పరుగులకే పరిమితమైన ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో 9వ ఓవర్ వేసిన రషీద్ ఖాన్.. ఓపెనర్ తడివానాషే మరుమనిని (2) ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. ఇది అంతర్జాతీయ టీ20ల్లో అతడికి 200వ వికెట్ కావడం విశేషం. కేవలం 120 మ్యాచ్‌లలోనే రషీద్ ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో రషీద్ 4 ఓవర్లలో 29 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రషీద్ ఖాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతడి తర్వాత 153 మ్యాచ్‌లలో 171 వికెట్లతో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ రెండో స్థానంలో ఉన్నాడు. హాంగ్ కాంగ్ బౌలర్ ఎహసాన్ ఖాన్, న్యూజిలాండ్ స్పిన్నర్ ఇష్ సోధీ (ఇద్దరూ 165 వికెట్లు), న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ టిమ్ సౌథీ (164 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రషీద్ తన టీ20 కెరీర్‌లో 13.96 సగటుతో, 6.13 ఎకానమీ రేటుతో బౌలింగ్ చేశాడు. ఇందులో రెండుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన ఉండగా, ఒకసారి 3 పరుగులకే 5 వికెట్లు తీసి అత్యుత్తమ గణాంకాలు నమోదుచేశారు. గత ఏడాది వన్డేల్లోనూ 200 వికెట్ల మైలురాయిని అందుకున్న తొలి ఆఫ్ఘన్ బౌలర్‌గా రషీద్ నిలిచాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన అఫ్ఘనిస్థాన్ అజ్మతుల్లా ఒమర్జాయ్ (50 బంతుల్లో 116) అద్భుత శతకంతో భారీ స్కోరు సాధించింది. చివర్లో కెప్టెన్ రషీద్ ఖాన్ కేవలం 6 బంతుల్లో 4 సిక్సర్లతో 25 పరుగులు చేసి జట్టు స్కోరును 221కి చేర్చాడు. అనంతరం జింబాబ్వే 202 పరుగులకే పరిమితం కావడంతో అఫ్ఘనిస్థాన్ 19 పరుగుల తేడాతో విజయం సాధించింది.



# ఎరుపెక్కిన నివేదా అందం



ఎప్పుడో మెంటల్ మదిలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నివేదా పేతురాజ్. హీరోయిన్‌గానే చేస్తాను, మంచి సినిమాల్లో కనిపించాలి అనుకుంటున్నాను అని కాకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఈ అమ్మడు ప్రయత్నిస్తూనే ఉంది. నటిగా తనను తాను ఇప్పటికే పలు సినిమాలతో నిరూపించుకున్న విషయం తెల్సిందే. సోషల్ మీడియా ద్వారా తన అందం చూపించడం ద్వారా రెగ్యులర్‌గా వార్తల్లో నిలుస్తూ, ట్రెండ్ అవుతున్న ఈ అమ్మడు తాజాగా మరోసారి అందమైన ఫోటోలతో వైరల్ అయింది. ఆకట్టుకునే రూపంతో పాటు, ఏ డ్రెస్ వేసినా చూడముచ్చటగా ఉంది అనిపించుకునే ఈ అమ్మడు మరోసారి సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఔట్ ఫిట్ పడితే ఏ బ్యూటీని అయినా అలా చూస్తూ ఉండి పోతాం. ఇప్పుడు నివేదా ను అలాగే చూస్తూ ఉండిపోవాలి అనిపిస్తుంది. తెలుగులో కాస్త గ్యాప్ తర్వాత సింగ్ గీతం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నివేదా మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమాలో నటించడమే ఒక గొప్ప గౌరవం అనడంలో సందేహం లేదు. అలాంటి సినిమాలో నటించిన తర్వాత మరో బిగ్గెస్ట్ క్రేజీ కాంబోతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా తెలుగు సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న త్రివిక్రమ్, వెంకటేష్ కాంబోలో రూపొందిన 'ఆదర్శ కుటుంబం' సినిమాతో నివేదా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి నటించిన విషయం తెల్సిందే. అయితే ఆమె పాత్రకు ఏమాత్రం తగ్గకుండా చాలా కీలకమైన పాత్రలో నివేదా పేతురాజ్ నటించినట్లు సమాచారం అందుతోంది. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో శ్రీనిధి కి సమానమైన ప్రాధాన్యతను ఈ అమ్మడు దక్కించుకున్న విషయం తెల్సిందే.

## రకుల్ గ్రీన్ సిగ్నల్ వెనుక పెద్ద కథే ఉంది!

నితీష్ తివారీ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న -రామాయణం- అంతర్జాతీయ స్థాయిలో ట్రెండింగ్‌లో ఉంది. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి, యష్ లాంటి తారలు నటిస్తున్న బిగ్ ప్రాజెక్ట్‌లో శూర్పణఖ పాత్రలో రకుల్ ప్రీత్ సింగ్ నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే సినిమాలో శూర్పణఖ పాత్రను రకుల్ ఓకే చేయడం వెనుక ఉన్న అసలు సీక్రెట్.. ఒక అభిమాని రాసిన సుదీర్ఘమైన లేఖ బయటపడటం ఇండస్ట్రీలో వినూత్న చర్చకు దారి తీసింది. సాధారణంగా రామాయణ గాథలో శూర్పణఖ అనగానే లంకేశ్వరుడు రావణాసురుడి చెల్లెలిగా.. యుద్ధానికి కారణమైన ప్రతికూల పాత్రగానే సమాజం చూస్తుంది. అందుకే మొదట్లో రకుల్ ఈ పాత్రను అంగీకరించాలా? వద్దా? అనే సందేహంలో పడిందట. అయితే ట్రైలర్ గ్లింప్స్ విడుదలైన తర్వాత ఒక నెటిజన్ ఎక్స్ వేదికగా శూర్పణఖ పాత్రలోని సంక్లిష్టతను విశ్లేషిస్తూ రకుల్‌కు ఓ భావోద్వేగమైన లేఖ రాశారు. చరిత్ర ఆమెను కేవలం ఒకే ఒక్క సంఘటన (ముక్కు కోత) ద్వారా గుర్తుపెట్టుకుందే తప్ప.. ఆమె వెనుక ఉన్న అసలు కోణాన్ని అర్థం చేసుకోలేదని ఆ లేఖలో పేర్కొన్నారు. అభిమాని పంపిన లేఖ రకుల్ ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ పత్రాన్ని సోషల్ మీడియా ఖాతాలో రీపోస్ట్ చేస్తూ రకుల్ ప్రీత్ సింగ్ స్పందించింది. -ఈ పాత్రను నేను ఓకే చేయడానికి కారణం మీరు చెప్పిన ఆ కాంప్లెక్సిటీయే. ఒక నటిగా సమాజం మూస ఆలోచనలను సవాలు చేసే పాత్రలు చేయడమే నాకు నిజమైన కిక్ ఇస్తుంది- అని వెల్లడించింది. భారతీయ పురాణాల్లో తప్పుగా అర్థం చేసుకున్న క్యారెక్టర్లలో శూర్పణఖ ఒకటని రకుల్ స్పష్టం చేసింది.





## 'ది ఫైనల్ ల్యాప్' అంటూ సమంత స్పెషల్ పోస్ట్.. ఫ్యాన్స్ విషెస్!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన ప్రెగ్నెన్సీ చివరి దశలో ఉన్నారు. త్వరలోనే తల్లి కాబోతున్న ఆమె, ఈ సమయంలోనూ ఫిట్‌నెస్‌పై శ్రద్ధ చూపిస్తున్నారు. తాజాగా తొమ్మిదో నెలలో ఉన్నప్పుడు వర్కవుట్స్ చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. సమంత ఫిట్‌నెస్ చూసి అభిమానులు, పలువురు సెలబ్రిటీలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత, ప్రెగ్నెన్సీ దాల్చిన మొదటి నెల నుంచి తొమ్మిదో నెల వరకు తాను చేసిన వర్కవుట్స్ జర్నీని ఒక వీడియో రూపంలో ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. ఈ వీడియోలో ఆమె డంబెల్ చేతిలో పట్టుకుని వెయిటెడ్ స్క్వాట్స్ చేస్తూ కనిపించారు. ఈ పోస్ట్‌కు చ9ఎష్ణవ టఱఱుశ్రీ శ్రీఱుజూ" అని క్యాప్షన్ జోడించి, తన ప్రెగ్నెన్సీ ప్రయాణం ఆఖరి దశకు చేరుకుందని సంకేతం ఇచ్చారు.

ఈ వీడియోలో సమంత ధరించిన స్పెషల్ బ్లాక్ మెటర్నిటీ ఫిట్‌నెస్ సెట్ అందరి దృష్టిని ఆకర్షించింది. వర్కవుట్స్ చేసే సమయంలో సపోర్ట్ ఇచ్చేలా థిక్ స్ట్రాప్స్ ఉన్న అథ్లెటిక్ స్పోర్ట్స్ బ్రా, కడుపు భాగానికి పూర్తి సపోర్ట్ ఇచ్చే ఓవర్ ది బెల్లీ హై-వేస్టెడ్ బైకర్ షార్ట్స్ ధరించి ఎంతో ఫిట్‌గా కనిపించారు. ఇక శరీరంలో మార్పులు వస్తున్నప్పటికీ క్రమం తప్పకుండా ప్రీనేటల్ స్ట్రెంగ్త్ ట్రైనింగ్ చేస్తూ ఆమె అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. సామ్ షేర్ చేసిన ఈ ప్రెగ్నెన్సీ వర్కవుట్ వీడియో క్షణాల్లో నెట్టింట తెగ హల్‌చల్ చేసింది. బాలీవుడ్ నటి కృతి కర్బందా స్పందిస్తూ.. "మీ ముగ్గురికీ నా ప్రేమ" అని కామెంట్ పెట్టగా, అనేక మంది సెలబ్రిటీలు మరియు ఫ్యాన్స్ సమంతకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇక శరీరం చెప్పే మాట వింటూ వర్కవుట్స్ చేయడం చాలా గొప్ప విషయమని కొనియాడుతున్నారు.

# నటన పేరుతో ఇంతలా వేధిస్తారా? రాధికా ఆప్టే సంచలన వ్యాఖ్యలు!



సినిమా పరిశ్రమలో నటీనటులకు ఎదురయ్యే ఇబ్బందులు, సెట్స్‌లో జరిగాయని చెప్తున్న చేదు అనుభవాలపై సోషల్ మీడియాలో నిరంతరం ఏదో ఒక హాట్ టాపిక్ నడుస్తూనే ఉంటుంది. తాజాగా బాలీవుడ్ బ్యూటీ రాధికా ఆప్టే ఒక వెబ్ సిరీస్ ప్రమోషన్లలో వెల్లడించిన విషయాలు నెట్టింట తీవ్ర దుమారం రేపుతున్నాయి. షూటింగ్ సమయంలో చివరి నిమిషంలో ఎక్స్‌పోజింగ్ డిమాండ్లు చేయడం, ఒత్తిడి తెచ్చారనే వార్తలు వైరల్ అవ్వడంతో "నటన పేరుతో ఇంతలా వేధిస్తారా?" అని నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఒక సినిమా సెట్‌లో యాక్షన్ సన్నివేశం చిత్రీకరించే సమయంలో రాధికా ఆప్టేకు తీవ్ర అసౌకర్యం ఎదురైందట. షర్ట్ బటన్లు తెరిచి, లోదుస్తులు లేకుండా నటించాలని దర్శకులు, నిర్మాతలు కోరినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే యాక్షన్ సీన్స్ చేసే సమయంలో శరీరం కదిలి బట్టలు జారే అవకాశం ఉన్నప్పుడు, అలాంటి దుస్తులు ఎందుకు వేసుకోవాలంటూ ఆమె అక్కడికక్కడే ప్రశ్నించారని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. సోషల్ మీడియా రూమర్ల ప్రకారం, ఈ ఎక్స్‌పోజింగ్ విషయంపై దాదాపు రెండు వారాల పాటు సుదీర్ఘంగా చర్చలు జరిగాయని తెలుస్తోంది. చివరి నిమిషంలో ఏయే శరీర భాగాలు కనిపించాలంటూ పదేపదే ప్రశ్నించడం ఆమెను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేసిందనే టాక్ నడుస్తోంది. ఇక సినిమా ఒప్పుకునే ముందే కథలో ఎలాంటి ఎక్స్‌పోజింగ్ ఉంటుంది, ఎంతవరకు నటించాలనేది స్పష్టంగా చెప్పకుండా.. షూటింగ్ స్పాట్‌లో ఇలాంటి కోరికలు కోరడం సరికాదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA